teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 353 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 6 ఏప్రిల్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## 33 జిల్లాల్లో ఉన్న ఖాళీల భర్తీకి టీఎస్‌పీఎస్‌సీ నిర్ణయం

**గ్రూప్-4 పెద్ద ఎత్తున ఖాళీల నియామకాలకు సర్కార్ గ్రీన్ సిగ్నల్**

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): నిరుద్యోగులకు సర్కార్ రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పబోతోంది. ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ రాగా టీఎస్‌పీఎస్‌సీ కీలక నిర్ణయం తీసుకోబోతోంది. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో గల జిల్లా స్థాయి ప్రభుత్వ కార్యాలయాల్లో

మిగతా 2 లో



## గత సీఎం కేసీఆర్ అనుమతి లేనిదే ట్యాపింగ్ అసాధ్యం

కేసీఆర్ పై ఆరోపణలు వ్యక్తం చేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

ఎన్నికల సంఘం కూడా దీనిపై చర్యలు చేపట్టాలని డిమాండ్

.. వివరాలు 2లో

## పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగియగానే

# ఉద్యోగాల జాతర

## జూన్ నెలలో ఉద్యోగాల భర్తీకి కసరత్తు

### ఆపాయింట్మెంట్, పోస్టింగ్‌లు ఇచ్చేందుకు రెడీ అవుతున్న టీఎస్‌పీఎస్సీ

**ఉద్యోగాల భర్తీలో భాగంగా జూన్ నెలలో అపాయింట్‌మెంట్, పోస్టింగ్‌లు ఇచ్చేందుకు టీఎస్‌పీఎస్సీ కసరత్తు చేస్తోంది. పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగియగానే జాబ్‌ల జాతరకు లైన్‌క్లియర్ కానుంది. వివిధ ప్రభుత్వ శాఖల్లో గ్రూప్-4 కేటగిరీలో 9వేల ఉద్యో గాలకు సంబంధించి ఇప్పటికే జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ (జీఆర్‌ఎల్) ను టీఎస్‌పీఎస్సీ విడుదల చేసింది.**

హైదరాబాద్, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): దీంతో పాటు అసిస్టెంట్ ఇంజనీర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కేటగిరీలో దాదాపు 2వేలకు పైబడి ఉద్యోగాలున్నాయి. వీటికి కూడా జీఆర్‌ఎల్ విడుదల చేశారు. భూగర్భ జలవనరుల శాఖలో గెజిటెడ్ అధికారులు, పట్టణ ప్రణాళిక విభాగం, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం, ఇతర సంక్షేమ శాఖలు, ఇంటర్మీడియట్ విద్య, సాంకేతిక విద్య ఇలా పలు విభాగాల్లో దాదాపు 5వేల ఉద్యోగాలకు సంబంధించిన కసరత్తు ఓ కొలిక్కి వచ్చింది. హారిజాంటల్

మిగతా 2 లో





## వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ని వదిలిపెట్టేదే లేదు

**తీవ్ర వాఖ్యలు చేసిన మాజీ సీఎం కేసీఆర్**

**మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టే ప్రసక్తే లేదని మాజీ సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేసే వరకూ వారిని వెంటాడుతామని హెచ్చరించారు. శుక్రవారం కరీంనగర్ జిల్లాలో పర్యటించిన కేసీఆర్ పలు గ్రామాల్లో ఎండిన పంట పొలాలను పరిశీలించారు.**



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 05: (తీన్మార్ న్యూస్) రైతుల కష్టాలను వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కరీంనగర్‌లో బీఆర్ఎస్ ఆఫీసులో మీడియాతో మాట్లాడిన ఆయన కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల్లోనే రాష్ట్రాన్ని ఆగం పట్టించిందని మండిపడ్డారు. ఆచరణ సాధ్యం కాని హామీలతో ప్రజలను నిండా మోసం చేశారని విమర్శలు గుప్పించారు. గోదావరి నది 200 కిమీ. మేర సజీవ జలధార కనిపించేది. గత 8 సంవత్సరాలు ప్రజలు ఆ ఫలాలను అనుభవించారు. ఇప్పుడు 4 నెలల్లోనే ఎలాంటి పరిస్థితి వచ్చిందో చూస్తున్నాం. 2014కు ముందు ఏ పరిస్థితి ఉండేదో

మిగతా 2 లో

## కార్పొరేట్ విద్యా సంస్థలకు కళ్లెం వేయనున్న రేవంత్ సర్కార్

**ఫీజుల నియంత్రకు కొత్త చట్టం తీసుకురాబోతున్న సర్కార్**

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయాలతో పాలనలో దూకుడుగా ముందుకు సాగుతోంది. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూనే గత ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న

మిగతా 2 లో

## షెడ్యూల్ రాకముందే అడ్మిషన్‌లు తీసుకుంటే చర్యలు తప్పవు

**ప్రైవేట్ జూనియర్ కాలేజీలకు ఇంటర్ బోర్డు వార్నింగ్**

**నిబంధనలు ఉల్లంఘించే కళాశాలలపై చర్యలు తీసుకుంటాం**

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): షెడ్యూల్ రాకముందే అడ్మిషన్‌లు తీసుకుంటే చర్యలు తప్పవని తెలంగాణలోని ప్రైవేట్ జూనియర్ కాలేజీలకు ఇంటర్ బోర్డు వార్నింగ్ ఇచ్చింది. పీఆర్వోలను పెట్టుకుని కొన్ని కాలేజీలు అడ్మిషన్లు చేయిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని వెల్లడించింది. ఇంకా జూనియర్ కాలేజీలకు 2024-25 విద్యాసంవత్సరం అనుబంధ గుర్తింపు ఇవ్వలేదని తెలిపింది. నిబంధనలు ఉల్లంఘించే కళాశాలలపై చర్యలు తీసుకుంటామని

మిగతా 2 లో

## ఏప్రిల్ 11తో 10వ తరగతి పరీక్షల వాల్యుయేషన్ పూర్తికి ఏర్పాట్లు

**జీవశాస్త్రం ప్రశ్నాపత్రంలో తప్పులకు కలవనున్న మార్కులు**

**ఏప్రిల్ చివరి వారంలో ఫలితాల ప్రకటనకు అవకాశం**




.. వివరాలు 2లో

## రాబోవు రెండు రోజుల్లో రాష్ట్రంలో వడగాలుపులు

**బయటకు రావద్దంటూ హెచ్చరించిన వాతావరణ శాఖ**

హైదరాబాద్, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగలు కొనసాగుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలు దాటుతున్నాయి. ఎండ తీవ్రతకు జనం

మిగతా 2 లో



## ఖాజిపూర్ ముదిరాజ్‌లకు సభ్యుత్వాలు ఇవ్వాలి

జిల్లా మత్స్యశాఖ అధికారికి హై కోర్టు ఉత్తరువులు జారి

ముదిరాజ్ ల తరుపున వాదనలు వినిపించిన అడ్వకేట్ పాండు ముదిరాజ్

మద్దతు తెలిపిన మెపా తెలంగాణ రాష్ట్ర, జిల్లా కమిటీలు



.. వివరాలు 2లో

# వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ని వదిలిపెట్టేదే లేదు

మొదటి పేజీ తరువాయి

ఇప్పుడు మళ్లీ ఆ పరిస్థితి చూస్తున్నాం. ఈ ప్రభుత్వ అసమర్థ, తెలివి తక్కువతనం వల్లే ఈ దుస్థితి. మోసపూరిత హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. తులం బంగారం వస్తదని కొందరు మోసపోయారు. 4వేల పెన్షన్ వస్తుందని వృద్ధులు మోసపోయారు. స్కూటీలకు ఆశపడి యువతులు మోసపోయారు. 2 లక్షల రుణమాఫీ వస్తుందని రైతులు మోసపోయారు. ఇలా ఎన్నో హామీలు ఇచ్చి ప్రజలంతా మోసపోయారు. మా కంటే 1.8శాతం మాత్రం ఎక్కువ ఓట్లు వచ్చాయి. గతం కంటే ఇప్పుడు ఎక్కువ విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. కానీ ఎందుకు విద్యుత్ కోతలు విధిస్తున్నారు. 9 ఏళ్లు నిరంతరాయంగా వచ్చిన విద్యుత్ ఇప్పుడెందుకు రావడం లేదు. మీరు చేతకాని దద్దమ్మలు. ప్రభుత్వాన్ని నడపడం చేతకాదు. అని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేసీఆర్ మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు గురించి కాంగ్రెస్ నేతలకు అసలేమీ తెలియదని విరుచుకుపడ్డారు కేసీఆర్. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కంపెనీ వల్లే మిడ్ మానేరు కట్ట కొట్టుకుపోయిందని విమర్శించారు. మీ తెలివితక్కువ తనం వల్లే ఎడారిగా మారిందని అన్నారు. మేడిగడ్డ వద్ద 300 పిల్లర్లతో బరాజ్ కట్టామని ఒక మూడు పిల్లర్లు కుంగిపోతే మాత్రాన బరాజ్ మొత్తం కొట్టుకుపోయినట్లు ప్రచారం చేస్తున్నారని విమర్శలు గుప్పించారు కేసీఆర్. తనను బద్నాం చేసేందుకే నీళ్లు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు ఎన్ని కుట్రలు చేసినా అవన్నీ ప్రజలకు తెలుసునని వాళ్లే కర్రుకాల్చి వాతపెడతారని విరుచుకుపడ్డారు. గోదావరిలో 20వేల క్యూసెక్కుల నీళ్లు వచ్చాక 50వేల మంది రైతులతో స్వయంగా తానే వెళ్లి నీళ్లను ఎత్తిపోస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు కేసీఆర్. రాష్ట్రం రణరంగమయినా సరే తాము అనుకున్నది చేస్తామని స్పష్టం చేశారు. అంతేకాదు తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న హైదరాబాదీలకు ఉచితంగా ట్యాంకర్లతో నీరు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు కేసీఆర్.

# గత సీఎం కేసీఆర్ అనుమతి లేనిదే ట్యాపింగ్ అసాధ్యం

హైదరాబాద్, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): పార్టీ ఫిరాయింపులపై కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం నాంపల్లిలో బీజేపీ స్టేట్ ఆఫీసులో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. పార్టీ ఫిరాయింపులను మొదట ప్రోత్సాహించిందే బీఆర్ఎస్ అని అన్నారు. పార్టీలు మారే లీడర్లను కుక్కలు, నక్కలు అంటున్న కేసీఆర్, నాడు ఆ కుక్కలు, నక్కలను ఎందుకు చేర్చుకున్నారని ప్రశ్నించారు. మరోవైపు ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి కూడా అదే దారిలో వెళ్తున్నాడని అన్నారు. ఈ రెండు పార్టీలు ఒకటే అని కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఫిరాయింపులకు పాల్పడే పార్టీలు అని మండిపడ్డారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడే వారు దమ్ముంటే పదవులకు రాజీనామా చేసి వెళ్లాలని సవాల్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ తీవ్రమైన అంశంగా పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, వ్యక్తి స్వేచ్ఛను కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు హరించివేశాయని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో చాలా మంది అధికారులు అరెస్ట్ అయ్యారని అన్నారు. ఇది ఆషామాషీ కేసు కాదని కక్ష సాధింపు చర్యగా అభివర్ణించారు. ప్రజాస్వామ్యాన్ని కించపరిచేలా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరించిందని మండిపడ్డారు. దుబ్బాక, మునుగోడు ఉప ఎన్నికల్లోనూ ట్యాపింగ్‌కు పాల్పడ్డారని అన్నారు. ముఖ్యంగా ఈ రెండు ఉప ఎన్నికల్లో బీజేపీ నేతల ఫోన్లే టార్గెట్‌గా ట్యాప్ చేశారని ఆరోపించారు. పారిశ్రామిక వేత్తలు, ప్రముఖ వ్యక్తుల ఫోన్లను ట్యాపింగ్ చేసి భారీగా వసూళ్లకు పాల్పడ్డారని అన్నారు. అసలు ఈ ఫోన్ ట్యాపింగ్‌కు కారణం ఎవరు అని ప్రశ్నించారు. ఇందులో కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందని వార్తలు వినిపిస్తున్నాయి, నిందితుల నిర్ధారణ జరిగాక పరిణామాలు తీవ్రంగా ఉండాలని ప్రభుత్వానికి సూచించారు. దోషులు ఎవరైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ట్యాపింగ్‌పై ఉన్నతస్థాయి దర్యాప్తు చేయాలని అన్నారు. ఎన్నికల సంఘం కూడా దీనిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అనుమతి లేనిదే ట్యాపింగ్ అసాధ్యం అని అన్నారు. ట్యాపింగ్ చేయాలంటే కేంద్ర హోంశాఖ అనుమతి తప్పనిసరి అని గుర్తుచేశారు. పదేళ్ల పాటు కేటీఆర్ షాడో సీఎంగా వ్యవహరించారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ఒక ప్రయివేట్ కంపెనీగా భావించి నిలువునా దోచుకున్నారని అన్నారు.

# కార్పొరేట్ విద్యా సంస్థలకు కళ్లెం వేయనున్న రేవంత్ సర్కార్

మొదటి పేజీ తరువాయి

అవినీతి అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తోంది. అలానే తమ పాలనలో ప్రజా సంక్షేమ నిర్ణాయలు తీసుకుంటుంది. ఈ క్రమంలో ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తోన్న కార్పొరేట్ విద్యా సంస్థలకు కళ్లెం వేయడాని రెడీ అయ్యింది రేవంత్ సర్కార్. ఫీజుల నియంత్రకు కొత్త చట్టం తీసుకురాబోతుంది.

**ఆ వివరాలు**

రాష్ట్రంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై కొరడా ఝులిపించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ రెడీ అయ్యింది. కార్పొరేట్ కాలేజీల్లో పెరుగుతున్న ఫీజులపై తల్లిదండ్రుల నుంచి ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వెల్లువెత్తడంతో ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించింది కాంగ్రెస్ సర్కార్. దీనిపై ప్రభుత్వం సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం. ఫీజుల పేరుతో విద్యార్థులను వేధింపులకు గురి చేయడంతో గతంలో పదుల సంఖ్యలో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే ఫీజుల అంశంపై గతంలో పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందినా బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దగా పట్టించుకోలేదని సరైన చర్యలు తీసుకోలేదనే ఆరోపణలున్నాయి. దాంతో తల్లిదండ్రుల ఆశలన్నీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మీదనే ఉన్నాయి. వారి విన్నపం మేరకు కాంగ్రెస్ సర్కార్ ఫీజుల దోపిడికి పాల్పడుతున్న కార్పొరేట్ విద్యాలయాలపై దృష్టి సారించింది. అనుమతులు లేకుండా కొనసాగుతోన్న కార్పొరేట్ కళాశాలలపై చర్యలు చేపట్టడమే కాకుండా ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం కూడా తీసుకొచ్చే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. అయితే ప్రస్తుతం లోక్ సభ ఎన్నికల కోడ్ నడుస్తుండటంతో ఇప్పుడు నిర్ణయాలు తీసుకునే అవకాశం లేదు. దాంతో ఎన్నికలు ముగిసిన వెంటనే అసెంబ్లీ సమావేశమై ఫీజుల నియంత్రణపై ప్రత్యేక చట్టం తీసుకొచ్చేందుకు కాంగ్రెస్ సర్కార్ కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు విధివిధానాలు సిద్ధం చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. అయితే దీనిపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు పూర్తయి చట్టం చేసి అది అమల్లోకి వచ్చే సరికి అడ్మీషన్లు పూర్తయిపోయి తరగతులు కూడా ప్రారభమవుతాయంటూ వాపోతున్నారు.

# షెడ్యూల్ రాకముందే అడ్మిషన్‌లు తీసుకుంటే చర్యలు తప్పవు

మొదటి పేజీ తరువాయి

హెచ్చరించింది. గుర్తింపు పొందిన కాలేజీల వివరాలను %ంఎఅవ.ఎవ్తస్త్ర.స్త్రశీజ.ఱఅ, ఖఝఱస్ంఎఅవ.ఎవ్తస్త్ర.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్లలో పెట్టామని, వాటిల్లో మాత్రమే చేరాలని సూచించారు. ఇక అటు ఇంటర్మీడియట్ కాలేజీలకు వేసవి సెలవులను ఇంటర్ బోర్డు ప్రకటించింది. మార్చి 31వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు రాష్ట్రంలోని ఎయిడెడ్, ప్రైవేట్, ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు వేసవి సెలవులు ప్రకటించింది. దీంతో జూన్ 1వ తేదీన తిరిగి కాలేజీలు తెరుచుకోనున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీలన్నీ దీనిని తూచాతప్పకుండా పాటించాలని అధికారులు సూచించారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా కాలేజీలను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇదిలా ఉంటే ఈ ఏడాది ఇంటర్ పరీక్షలు ఫిబ్రవరి 28వ తేదీన మొదలై మార్చి 19వ తేదీన ముగిసిన విషయం తెలిసిందే. ఈ ఏడాది మొత్తం 9 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 4,78,527 మంది ఫస్ట్ ఇయర్. 4 లక్షలకుపైగా సెకండ్ ఇయర్ విద్యార్థులు ఉన్నారు. ఈసారి పరీక్షలకు మొత్తం 9,22,520 మంది విద్యార్థులు ఎగ్జామ్ ఫీజును చెల్లించారు.

# రాబోవు రెండు రోజుల్లో రాష్ట్రంలో వడగాలులుపులు

మొదటి పేజీ తరువాయి

అల్లాడుతున్నారు. అనూహ్యంగా పెరిగిన ఉష్ణోగ్రతలు.. ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అడుగు తీసి బయట పెట్టాలంటే జంకుతున్నారు. శుక్రవారం నల్గొండ జిల్లాలోని ఇబ్రహీంపేటలో 43.5, కనగల్‌లో 43.4, మాడుగులపల్లిలో 43.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. అయితే ఏప్రిల్ మొదటి వారంలోనే 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు ముందుముందు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌తో పాటు తెలంగాణలో వచ్చే రెండురోజులు (శని, ఆది) వడగాలులు వచ్చే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అదే సమయంలో ఎండల తీవ్రత సైతం రెండు, మూడు డిగ్రీలు అధికంగా ఉండే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రంలో ఎండలు 43 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయని ఉదయం 11 నుంచి సాయంత్రం 4.30 గంటలకు ప్రజలు బయటకు రావొద్దని పేర్కొంది.. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లే జాగ్రత్తలు తీసుకోవాలని.. ఆదివారం తర్వాత ఉష్ణోగ్రతలు కాస్త తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని తెలిపింది. శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ జిల్లాల్లో వడగాలులు వీస్తాయని పేర్కొంది. ఆదివారం ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ వడగాలులు వీస్తాయని తెలిపింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

# పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగియగానే ఉద్యోగాల జాతర

మొదటి పేజీ తరువాయి



రిజర్వేషన్లకు అనుగుణంగా ఆయా శాఖల నుంచి సవరించిన రోస్టర్ జాబితాలకు అనుగుణంగా ఖాళీల వివరాలను సైతం టీఎస్‌పీఎస్సీ తెప్పించింది. ఆ మేరకు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేసింది. తాజాగా ఒక్కో కేటగిరీలో జిల్లాస్థాయిలో 1:2 నిష్పత్తి, జోనల్, మల్టీ జోనల్ కేటగిరీల్లో 1:3 నిష్పత్తిలో ప్రాథమిక ఎంపిక జాబితాలను సైతం రూపొందిస్తోంది. ప్రాథమిక ఎంపిక జాబితాల ప్రక్రియ అనంతరం అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన పూర్తిచేసి తుది జాబితాలను విడుదల చేస్తుంది. ఈ ప్రక్రియ జూన్ రెండోవారంకల్లా పూర్తి చేసేలా కార్యాచరణ సిద్ధం చేసుకున్నట్టు సమాచారం. ఆలోపు పార్లమెంట్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి సైతం తొలగిపోనుంది. దీంతో టీఎస్‌పీఎస్సీ తుది జాబితాలను బహిర్గతం చేసిన తర్వాత ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందిస్తారు. జూన్ మూడోవారం నుంచి నియామక పత్రాల పంపిణీ చేయాలని భావిస్తున్నట్టు సమాచారం. గురుకుల పోస్టుల్లో కూడా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలకు చెందిన దాదాపు 1500 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వలేదు. పార్లమెంట్ కోడ్ ముగియగానే జూన్ మొదటివారం తర్వాత వీరికి అపాయింట్‌మెంట్ ఆర్డర్ ఇస్తారు. ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసి నియామక పత్రాలు అందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి వరుసగా పోలీస్‌శాఖలో కానిస్టేబుల్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాలతో పాటు వైద్య,ఆరోగ్య శాఖ పరిధిలో స్టాఫ్ నర్సులు, గురుకుల విద్యాసంస్థల్లో ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్, పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్, జూనియర్ లెక్చరర్, డిగ్రీ లెక్చరర్, లైబ్రేరియన్, ఫిజికల్ డైరెక్టర్ తదితర కేటగిరీల్లో దాదాపు 33వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలను రాష్ట్ర ప్రభుత్వం అందజేసింది. ఇవన్నీ తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీసు నియామకాల బోర్డు (టీఎస్ఎల్‌పీఆర్‌బీ), తెలంగాణ గురుకుల విద్యా సంస్థల నియామకాల బోర్డు (టీఆర్ఈఐఆర్‌బీ), తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (టీఎంహెచ్ఎస్ఆర్‌బీ) ద్వారా భర్తీ చేసినవే. మూడు బోర్డుల ద్వారా భర్తీ చేసిన ఉద్యోగాలు ఒక ఎత్తయితే టీఎస్‌పీఎస్సీ ద్వారా భర్తీ చేసే ఉద్యోగాలు మరో ఎత్తు. ఎందుకంటే ఈ మూడు బోర్డుల పరిధిలోని ఉద్యోగాల సంఖ్యతో దాదాపు సమానంగా టీఎస్‌పీఎస్సీ ద్వారా ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ఉంటుంది. ప్రస్తుతం టీఎస్‌పీఎస్సీ పలు కేటగిరీల్లో అర్హత పరీక్షలు నిర్వహించి ఫలితాల విడుదలకు కసరత్తు చేస్తోంది.

# యాసంగిలో పండే ప్రతి ధాన్యం గింజనూ కొంటాం

## పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ స్పష్టం

## 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో యాసంగిలో పండే ప్రతి ధాన్యం గింజనూ కొంటామని పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ స్పష్టం చేశారు. ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాల్లో 48 గంటల్లోనే డబ్బులు జమ చేస్తామని తెలిపారు. పొరుగు రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా, ఇక్కడి బియ్యం అక్రమంగా ఇతర రాష్ట్రాలకు వెళ్లకుండా కట్టుదిట్టమై చర్యలు తీసుకుంటామని తెలిపారు. సరిహద్దు ప్రాంతాల్లో 56 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. ఫిర్యాదులు చేసేందుకు 1967తో పాటు 1800 4250 0333 టోల్‌ఫ్రీ నంబర్లు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఇప్పటికే 3134 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, 2980 టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. ఏప్రిల్ 5వ తేదీ వరకు అన్ని కేంద్రాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ధాన్యం సేకరణకు ఆన్‌లైన్ ప్రొక్యూర్‌మెంట్ మేనేజ్‌మెంట్ సిస్టం సాఫ్ట్‌వేర్ ఉందని, రైతులు అమ్మిన ధాన్యం తూకం, గ్రేడింగ్ కొనుగోలు కేంద్రంలో సిబ్బందే వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించామని డీఎస్ చౌహాన్ తెలిపారు. ధాన్యంలో నాణ్యత ప్రమాణాలు లేకుంటే తూకాన్ని తగ్గించే అధికారం డిప్యూటీ తహశీల్దార్, జిల్లా పౌరసరఫరాల శఖ అధికారులకు మాత్రమే ఉందన్నారు. కనీస మద్దతు ధర కంటే తక్కువకు కొనవద్దని రైస్‌మిల్లర్లను ఆదేశించామన్నారు. వరికి రూ.500 బోనస్ ఇచ్చే విషయం రాష్ట్ర ప్రభుత్వం విధానపరంగా తీసుకోవాల్సిన నిర్ణయం యాసంగి సీజన్ ప్రారంభానికి ముందే ఎన్నికల కోడ్ వచ్చిందన్నారు.

# ఏప్రిల్ 11తో 10వ తరగతి పరీక్షల వాల్యుయేషన్ పూర్తికి ఏర్పాట్లు

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో 10 తరగతి పరీక్షలు ముగియడంతో పాటు ఇప్పటికే స్పాట్ వాల్యూయేషన్ కూడా ప్రారంభమైంది. ఏప్రిల్ 11వ తేదీతో వాల్యుయేషన్ ప్రక్రియ పూర్తి అయ్యేలా అధికారులు ఏర్పాట్లు కూడా చేశారు. అయితే ఈసారి జరిగిన పదో తరగతి పరీక్షల్లో జీవశాస్త్రం ప్రశ్నాపత్రంలో తప్పులు దొర్లాయి. ఈ విషయంలో పరీక్షలు రాసిన విద్యార్థులు అయోమయానికి గురయ్యారు. పరీక్షలు ముగిసినప్పిటికీ తప్పుగా వచ్చిన ప్రశ్నల విషయంలో క్లారిటీ లేకపోవటంతో గందరగోళానికి గురయ్యారు. అయితే వీటిపై %బాజ% బోర్డు స్పందిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం తప్పుగా వచ్చిన ప్రశ్నలకు మార్కులు కలపాలని నిర్ణయించారు. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 2వ తేదీతో పదోతరగతి పరీక్షలన్నీ పూర్తి అయ్యాయి. అయితే మార్చి 28వ తేదీన బయోలజీ ఎగ్జామ్ జరిగింది. అయితే ఇందులో 2వ సెక్షన్ లోని ఆరో క్వశ్చన్ విషయంలో తప్పులు దొర్లాయి. ఇంగ్లీష్ మీడియానికి, తెలుగు మీడియంలో వచ్చిన ప్రశ్న విషయంలో తేడా ఉండటంతో విద్యార్థులు స్పష్టతకు రాలేకపోయారు. ఇదే విషయాన్ని పలువురు బోర్డు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై నిపుణుల కమిటీ కూడా చర్చించి తప్పుగా దొర్లిన ప్రశ్నల విషయంలో ఓ నివేదికను కూడా బోర్డుకు సమర్పించింది. బ్లూ ప్రింట్ విధానానికి విరుద్ధంగా ప్రశ్న ఇచ్చినట్లు కూడా తేల్చింది. ఫలితంగా ఈ రెండు ప్రశ్నలకు మార్కులు ఇవ్వాలని నిర్ణయించారు. ఫస్ట్ 2 క్వశ్చన్లను అటెంప్ట్ చేసిన విద్యార్థికి 2 మార్కులు ఇవ్వాలని నిర్ణయించారు. ఇక ఇదే రెండో విభాగంలోని ఐదో ప్రశ్న విషయంలో అనుబంధ సమాధానాలు రాస్తే మార్కులు ఇవ్వనున్నారు. ఇవే కాకుండా ఉర్దూ మీడియానికి సంబంధించి మ్యాథ్స్ పేపర్ లో తలెత్తిన కొన్ని తప్పులపై కూడా బోర్డు అధికారులు ఎగ్జామినర్లకు ఆదేశాలు ఇచ్చారు. పదో తరగతి స్పాట్ వాల్యూయేషన్ 11 జిల్లాల్లో నిర్వహిస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటలకు సిబ్బంది విధులను నిర్వహిస్తున్నారు. స్పాట్ లో పాల్గొనే సిబ్బంది ప్రతిరోజూ ఒక్కరు 40 జవాబు పత్రాలను దిద్దాల్సి ఉంటుంది. ఉదయం షిఫ్ట్ లో 20, సాయంత్రం సెషల్ లో 20 పూర్తి చేస్తారు. ఏప్రిల్ 11వ తేదీతో ఈ స్పాట్ ప్రక్రియ పూర్తి కానుంది. ఆ తర్వాత మార్కుల ఎంట్రీతో పాటు సాంకేతిక అంశాలను పరిశీలన చేసి ఫలితాలను వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచేలా ప్రభుత్వ పరీక్షల విభాగం చర్యలు చేపట్టనుంది. స్పాట్ విషయంలో పాటించాల్సిన నిబంధనల విషయంలో ఇప్పటికే సిబ్బందికి అవగాహన కార్యక్రమాలను పూర్తి చేశారు. ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ఈసారి పదో తరగతి ఫలితాలు కాస్త ముందుగానే రానున్నాయి. 11వ తేదీతో స్పాట్ పూర్తి కానుండగా ఏప్రిల్ చివరి వారంలో ఫలితాలను ప్రకటించే అవకాశం ఉంది. ఆ దిశగానే అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు.

# 33 జిల్లాల్లో ఉన్న ఖాళీల భర్తీకి టీఎస్‌పీఎస్సీ నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

వివిధ హోదాల్లో ఉన్న గ్రూప్-4 ఉద్యోగాలు పెద్ద ఎత్తున ఖాళీలు ఉన్నాయి. ఈ మేరకు మొత్తం 9 వేల పోస్టులను భర్తీ చేసేందుకు టీఎస్‌పీఎస్సీ 1:3 నిష్పత్తిలో భర్తీ చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అదేవిధంగా జోనల్, మల్టీ జోనల్ లెవెల్ ఉద్యోగాలకు 1:2 నిష్పత్తిలోనే భర్తీ చేయనున్నారు. ఇందుకు సంబంధించిన అంశాలపై టీఎస్‌పీఎస్సీ త్వరలోనే నిర్ణయం తీసుకుని అమలు చేసేందుకు సిద్ధమవుతున్నట్లుగా తెలుస్తోంది.

# ఫైనాన్స్ సంస్థల నుంచి రుణాలు తీసుకున్న వారికి ఆర్బీఐ ఊరట

మొదటి పేజీ తరువాయి

ఈఎంఐ చెల్లింపుల్లో వెసులుబాటు కల్పించిన ఆర్బీఐ

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): అత్యవసరంగా డబ్బు అవసరం అయినా బయట ఇంట్రెస్ట్ రేటు అధికంగా ఉంటుందనే కారణంతో చాలా మంది బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీల దగ్గర నుంచి రుణాలు తీసుకుంటూ ఉంటారు. ఇక ఉద్యోగుల్లో చాలా మంది లోన్ లు తీసుకున్న వారే ఉంటారు. ఎక్కువ మొత్తంలో లోన్ తీసుకుని ప్రతి నెల కొద్ది కొద్దిగా ఈఎంఐ రూపంలో చెల్లించే వెసులుబాటు ఉండటం వల్ల చాలా మంది దీనికే మొగ్గు చూపుతారు. అయితే ఈఎంఐ చెల్లింపుల్లో ఏమాత్రం ఆలస్యం జరిగినా ఆయా సంస్థలు కస్టమర్లకు చుక్కలు చూపిస్తాయి. ఫైన్ల పేరుతో భారీగా దండుకుంటాయి. అదుగో వాటికి చెక్ పెట్టేందుకు ఆర్బీఐ రంగంలోకి దిగింది. ఆ వివరాలు ఆర్బీఐ తీసుకున్న తాజా నిర్ణయం వల్ల బ్యాంక్ లు, ఫైనాన్స్ సంస్థల నుంచి నుంచి రుణాలు తీసుకున్న వారికి భారీ ఊరట కలగనుంది. ఆర్థిక సంవత్సరం ప్రారంభం అనగా ఏప్రిల్ 1 నుంచి లోన్ ఈఎంఐల చెల్లింపుకు సంబంధించి కొత్త మార్గదర్శకాలు అమల్లోకి వచ్చాయి. వీటి ప్రకారం బ్యాంకులు, ఫైనాన్స్ కంపెనీలు లోన్ చెల్లింపు గడువు నాటికి డిఫాల్ట్, ఇతర రుణ నిబంధనలను ఉల్లంఘించినందుకు రుణగ్రహీతలపై అదనపు జరిమానాలు విధించకూడదు. అంటే ఈఎంఐ చెల్లింపు ఆలస్యం అయితే ఫైన్ కట్టాల్సిన పని లేదు అన్నమాట. సాధారణంగా నెలవారీ చెల్లించాల్సిన ఈఎంఐ మొత్తాన్ని ఆలస్యంగా చెల్లించినందుకు బ్యాంకులు ఖాతాదారుల నుంచి జరిమానా వసూలు చేస్తాయి. అయితే ఆర్బీఐ కొత్త ఆదేశాల వల్ల ఇకపై బ్యాంకులు, ఫైనాన్స్ కంపెనీలు ఈఎంఐ ఆలస్యంపై జరిమానా, వడ్డీని వసూలు చేయకుండా నిరోధిస్తుంది. లోన్ డిఫాల్ట్ సమయంలో వడ్డీ రేటుకు అదనపు ఛార్జీలను జోడించటాన్ని సెంట్రల్ బ్యాంక్ ఇప్పటికే నిషేధించింది. పెనాల్టీ ఛార్జీలపై ఎలాంటి అదనపు వడ్డీని వసూలు చేయవద్దని బ్యాంకులను కోరింది. ఈఎంఐ చెల్లింపుల ఆలస్యం అయితే జరిమానా విధించడాన్ని క్రెడిట్ క్రమశిక్షణకు సంబంధించినదిగా రిజర్వు బ్యాంక్ పేర్కొంది. అయితే బ్యాంకులు, ఆర్థిక సంస్థలు దీనిని ఆదాయాన్ని పెంచుకునేందుకు ఉపయోగించటాన్ని కేంద్ర బ్యాంకు తప్పుపట్టింది. అంతేకాక బ్యాంకులు, ఫైనాన్స్ కంపెనీలు తమ ఆదాయాన్ని పెంచుకోవడానికి పెనాల్టీలు, ఇతర ఛార్జీలు విధిస్తున్నట్లు గమనించింది. ఇక గత కొంత కాలంగా ఇలాంటి సంఘటనలపై ఫిర్యాదులు పెరగటంతో రిజర్వు బ్యాంక్ రంగంలోకి దిగింది. బ్యాంకులు, ఫైనాన్స్ కంపెనీలకు చెక్ పెట్టే దిశగా చర్యలు తీసుకుంది.

# ఖాజిపూర్ ముదిరాజ్‌లకు సభ్యుత్వాలు ఇవ్వాలి

హైదరాబాద్, ఏప్రిల్ 05 (తీన్మార్ న్యూస్): ఇటీవల కాలంలో సిద్దిపేట జిల్లా,భూంపల్లి మండలం, ఖాజిపూర్ గ్రామానికి చెందిన ముదిరాజ్ లపై సభుత్వాల విషయంలో రాజకీయ నాయకులు ఒత్తిడి వలన ముదిరాజ్ లను గ్రామం బహిష్కరణ ( సహాయ నిరాకరణ) చేసిన విషయం విదితమే. ఈ విషయమై మంగళ వారం హై కోర్ట్ లో వాదనలను ముదిరాజ్ ల పక్షాన వింపించిన హై కోర్ట్ అడ్వకేట్ డీఎల్ పాండు ముదిరాజ్ ఈ వాదనలో ప్రభుత్వ GO 74 ప్రకారం స్కిల్ టెస్ట్ నిర్వహించడం, GO 6 ప్రకారం చెరువు విస్తీర్ణం, GO 4 ప్రకారం ఫిషింగ్ రైట్స్, 268 GO ప్రకారం ఫిషింగ్ రైట్స్ ముదిరాజ్ లకే అని వాదనలు వినిపించి ఖాజిపూర్ గ్రామంలోని ముదిరాజ్ లకు సభ్యత్వాలు ఇచ్చే విధంగా పాండు హై కోర్ట్ ముందు వాదనలు వినిపించినారు. ఈ వాదనలకు సంతృప్తి చెందిన హై కోర్ట్ ముదిరాజ్ లకు అనుకూలంగా 4-4-2024 (గురువారం) ఉత్తరువులు జారీ చేయడం జరిగిందని (మెపా) ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, అధ్యక్షులు డా.జగన్ మోహన్ ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొట్లపల్లి సంజీవన్ కుమార్ ముదిరాజ్ లతో పాటు రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు అందరూ హర్షం వ్యక్తం చేస్తూ, మద్దతు తెలియజేయడం జరిగింది అని రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. ఈ విషయంపై ఖాజిపూర్ గ్రామ ముదిరాజ్ ల పక్షాన వాదనలు వినిపించిన సుప్రీం కోర్టు, హై కోర్ట్ న్యాయవాది పాండు ముదిరాజ్ కి మెపా పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఖాజిపూర్ గ్రామ ముదిరాజ్ ల పోరాట పటిమను కొనియాడుతూ రాష్ట్రంలో ఏ సమస్యా వచ్చిన ముదిరాజ్ లందరూ కలిసి కట్టుగా పోరాడి విజయం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖాజీపూర గ్రామ ముదిరాజ్ సొసైటీ అధ్యక్షులు పెండెల గణేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి పిట్ల భూపతి ముదిరాజ్ లతో పాటు మెపా నాయకులు పెండ్యాల కృష్ణ, న్యాయవాది శివ,ఈర్ల చెరాలు, అన్నే బోయిన రవీందర్, రమేష్ లతో పాటు ముదిరాజ్ బందువులు పాల్గొన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# మహా నేత జగ్జీవన్ రామ్

1934లో జగ్జీవన్‌రామ్ కలకత్తాలో అఖిల భారతీయ రవిదాస్ మహాసభను స్థాపించారు. దళితుల సాంస్కృతిక 'కులగురువు' అయిన 'గురు రవిదాస్' జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని పలు జిల్లాల్లో రవిదాస్ సమ్మేళనాలను నిర్వహించారు. సాంఘిక సంస్కరణ కోసం ఆలిండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ సంఘాన్ని స్థాపించారు. ఒకవైపు దేశ స్వాతంత్ర్యం కోసం పోరా డుతూ, మరోవైపు సాంఘిక సంస్కరణ కోసం రాజకీయ ప్రాతినిధ్యం వహించిన గొప్ప మేధావి. డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి కోసం తీవ్రంగా కృషిచేశారు.

భారత దేశ స్వరాజ్య ఉద్యమంతో పాటు, ఈ దేశ పునర్నిర్మాణంతో ముడిపడినది జగ్జీవన్ రామ్ జీవితం. 1908 ఏప్రిల్ 5వ తేదీన బీహార్ రాష్ట్రంలోని షాబాద్ జిల్లాలోని చంద్వా గ్రామంలో జన్మించారు. అంటరాని, అస్పృశ్యత కులంలో పుట్టి పాఠశాల స్థాయి నుండి కళాశాల స్థాయి వరకు మెరుగైన విద్యార్థిగా, మేధావిగా రాణించారు. జగ్జీవన్ రామ్ 1922లో పాఠశాలలో చదువుతున్నప్పుడు కుండ లో నీటిని తాగడానికి ఆధిపత్య కులాల విద్యార్థులు నిరాకరించడంతో మొదటిసారి అంటరానితనం, అణచివేతకు గురైనాడు. దళితులకు పాఠశాలల్లో ప్రత్యేక నీటి కుండను ఏర్పాటు చేయడంతో సహించలేక ప్రతి కుండను పగులగొట్టి నిరసన వ్యక్తం చేశారు. కుల వివక్షపై ఆగ్రహంతో జగ్జీవన్ రామ్ స్కూల్లో అందరి కన్నా గొప్ప ప్రతిభను కనబరిచి మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. అనంతరం కలకత్తా విశ్వవిద్యాలయం నుండి బిఎస్‌సి పట్టభద్రుడయ్యారు. జగ్జీవన్‌రామ్ కలకత్తా వచ్చిన ఆరు నెలల్లోనే విల్లింగ్టన్ స్క్వేర్‌లో ముప్పై వేల మంది కార్మికులను కూడగట్టి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ విజయంతో జగ్జీవన్‌రామ్ సుభాష్ చంద్రబోస్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి జాతీయ నాయకుల దృష్టికి ఆకర్షించారు. కమ్యూనిస్టు మేనిఫెస్టో, పెట్టుబడిదారీ గ్రంథాలతో పాటు ఇతర సోషలిస్టు సాహిత్యం అధ్యయనం చేశారు. బ్రిటిష్ వలసవాద సంకెళ్ళు తెంపి, దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించాలని, సామాజిక సమానత్వం నిర్మించాలని విద్యార్థి దశలోనే సంకల్పించుకున్నారు.

1934లో జగ్జీవన్‌రామ్ కలకత్తాలో అఖిల భారతీయ రవిదాస్ మహాసభను స్థాపించారు. దళితుల సాంస్కృతిక 'కులగురువు' అయిన 'గురు రవిదాన్' జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని పలు జిల్లాల్లో రవిదాస్ సమ్మేళనాలను నిర్వహించారు. సాంఘిక సంస్కరణ కోసం ఆలిండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ సంఘాన్ని స్థాపించారు. ఒకవైపు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూ, మరోవైపు సాంఘిక సంస్కరణ కోసం రాజకీయ ప్రాతినిధ్యం వహించిన గొప్ప మేధావి. డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి కోసం తీవ్రంగా కృషిచేశారు. ఇంతవరకు దళిత జాతి అభ్యున్నతిలో ఆయన కృషి మరువలేము. తన రాజకీయ జీవితం 28 ఏళ్ళ వయస్సులోనే మొట్టమొదట 1936లో బీహార్ శాసనసభకు ఎంఎల్ఎగా గెలవడంతోనే ప్రారంభించారు. అంతేకాకుండా 1937లో బీహారు అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ నుంచి 14 రిజర్వుడు స్థానాలకు అభ్యర్థులను పోటీకి దింపి గెలిపించారు.

దీంతో ఒక రాజకీయ నిర్ణయాత్మక శక్తిగా ఎదిగారు. అప్పుడు తమతో చేతులు కలపమని కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయనకు ఆహ్వానం అందింది. 1942 లో జగ్జీవన్ రామ్ బొంబాయిలో అగ్రనేతల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జగ్జీవన్‌రామ్ అరెస్టు అయ్యారు. బ్రిటిష్ ప్రభుత్వ అణచివేతల్ని ఖండిస్తూ అనేక సభలు, సమావేశాలు, ర్యాలీను నిర్వహించారు. కానీ అంబేద్కర్ స్వాతం త్ర్యం సిద్ధించే లోపే తన జాతి బానిస సంకెళ్ళ నుంచి విముక్తి కావాలని కోరుకున్నారు. బాబూ జగ్జీవన్‌రామ్ 1946 మధ్యంతర ప్రభుత్వంలో కార్మిక శాఖమంత్రిగా, కేంద్ర కేబినెట్ మంత్రిగా, దేశ ఉప ప్రధాన మంత్రి వంటి గొప్ప పదవులు అనుభవించారు. దేశాభివృద్ధికి ఎంతగానో తోడ్పడ్డారని పేరు తెచ్చుకున్నారు. కానీ దళిత జాతి అభ్యున్నతిలో తన ముద్ర వేయలేకపోయారు. వాస్తవంగా ఆయన ఈ దేశానికి ప్రధాని కావాల్సిన వ్యక్తి. కులం అనే నీడతో ఉప ప్రధాని పదవికే పరిమితమయ్యారు. అయినా కేంద్ర వ్యవసాయ ఆహార శాఖమంత్రిగా దేశంలోని ఆహార సమస్యల పరిష్కారానికై హరిత విప్లవానికి నాంది పలికారు. 1969 లో అధికార కాంగ్రెస్ పార్టీకి జగ్జీవన్‌రామ్ అధ్యక్షుడయ్యారు. 1977లో ఇందిరా గాంధీ నియంతృత్వ విధానంతో విభేదించి, 'ప్రజాస్వామ్య కాంగ్రెస్' (కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ) అనే పార్టీని స్థాపించారు. తదుపరి దానిని జనతా పార్టీలో కలపారు. మొరార్జీ దేశాయ్ ప్రధానిగా జనతా పార్టీ ప్రభుత్వంలో జగ్జీవన్‌రామ్ కేంద్ర రక్షణ శాఖా మంత్రిగా విధులు నిర్వర్తించారు. అప్పుటి బంగ్లాదేశ్ యుద్ధంలో గెలుపొందే విధంగా కృషి చేశారు. 1986 జూలై 6వ తేదీన బాబూజీ భౌతికంగా మనల్ని వీడారు, యావత్తు భారతజాతి ఘనంగా నివాళులర్పించింది. స్వాతంత్ర్యం సిద్ధించి 76 వసంతాలైనప్పటికీ దళితుల బతుకుల్లో ఇప్పటికీ మార్పు రాలేదు. ఇప్పటికైనా దళిత నేతలు మనువాద అగ్రకుల పార్టీల నుంచి బయటకు వచ్చి స్వశక్తితో రాజ్యాధికారం వైపు ప్రయాణించాలి.

# నల్లమల్ల లో గంజాయి కలకలం

- చిత్తవుతున్న యువకుల జీవితాలు
- గుప్పుమంటున్న గంజాయి మత్తు
- యువతే టార్గెట్ గా వ్యాపారం
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన
- దేహశుద్ది చేసిన ప్రాంత ప్రజలు



అచ్చంపేట ప్రతినిధి, ఏప్రిల్ 05(తీన్మార్ న్యూస్): నాగర్ కర్నూల్ జిల్లా, అమ్రాబాద్ మండల్ నల్లమల్ల అడవి ప్రాంతం సమీపంలోని తుర్కపల్లి గ్రామంలో బుధవారం రాత్రి కొందరు యువకులు అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో గ్రామస్తులు వారిని తనిఖీ చేసారు. వారి దగ్గర దాదాపు 1/2 కేజీ గంజాయి ఉన్నట్లు గుర్తించిన స్థానికులు వారిని చితకబాది వారి నుండి రెండు సెల్ ఫోన్లు ఒక బైకు స్వాధీనం చేసుకు నీ పోలీస్ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తుంది దీనిపై పోలీసు అధికారులను వివరణ కోరగా దర్యాప్తు చేస్తున్నామని అమ్రాబాద్ సిఐ వివరణ ఇచ్చారు. ఇదిలా ఉండగా గ్రామస్తులు సదరు యువకులను ప్రశ్నించగా గత కొన్ని రోజుల నుండి ఈ గ్రామంలోని గంజాయి తీసుకెళు న్నామని యువకులు చెప్పడం విన్నా గ్రామస్తులు ఆందోళనకు గురయ్యారు వివరాల్లోకి వెళ్తే గ్రామ శివారులోని వ్యవసాయ పొలంలో అదే గ్రామానికి చెందిన ఒక రైతు గాంజాయి సాగు చేస్తూ యువకులకు సప్లై చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. తాగిన మైకంలో యువత తన జీవితాన్ని చిన్న వయసులోనే మత్తుకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. గత



ఐదారు సంవత్సరాల నుండి నల్లమల్ల అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని పట్టణాలు మండల కేంద్రాలు గ్రామాలలో యువత విచ్చలవిడిగా గంజాయి తాగడాన్ని చూస్తుంటే నల్లమల ప్రాంతంలో ఎంత పెద్ద ఎత్తున గంజాయి సాగు చేస్తున్నారు తెలియవస్తుంది. ఎక్సైజ్ పోలీస్ అధికారులు ఎంత తనిఖీ చేసిన గంజాయిని నిర్వదించ లేకపోవుచున్నారు గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు గత కొంతకాలంగా గాంజాయకి బానిసలై కుటుంబానికి గ్రామస్తులకు కొరగని కొయ్యగా తయారైతు దాడులకు దాడి చేసుకోవడానికి వెనకాడడం లేదని గ్రామానికి చెందిన కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా అచ్చంపేట పట్టణ శివారులోని కొన్ని టీ పాయింట్ దగ్గర రాత్రి 11 గంటల సమయం లో గంజాయి సిగరెట్లు అమ్ముతున్నట్లు తెలుస్తుంది ఈ ప్పటికైనా అధికారులు గంజాయి సిగరెట్లను గంజాయిని అక్రమ దిగుమతులను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.



# ఘనంగా డా,,బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి

- డా,,బాబు జగ్జీవన్ రామ్ సంఘం
- అంబేద్కర్ యువజన సంఘం

నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 05(తీన్మార్ న్యూస్): నారాయణ్ పేట జిల్లా లోని మక్తల్ నియోజకవర్గం కేంద్రంలో డా,,బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా లో బాబు జగ్జీవన్ రామ్ సంఘం మరియు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి ని ఘనంగా నిర్వహించారు బాబు జగ్జీవన్ రావు భారత పార్లమెంటరీ వ్యవస్థలో అత్యున్నతమైన పదవులు అధిరోహించి అనేక శాఖలకు కేంద్రమంత్రిగా బాధ్యతలు నిర్వహించి పదవులకు వన్నె తీసుకురావడం జరిగిందని వనపర్తి జిల్లా అంబేద్కర్ జాతర జిల్లా అధ్యక్షులు అమరచింత విజయకుమార్ అభిప్రాయపడ్డారు. అనేక సామాజిక ఉ ద్యమాల నిర్వాహనతో పాటు కార్మిక రంగ చట్టాలను రూపకల్పనలో బాబు జగ్జీవన్రామ్ కృషి అనిర్వచనీయమైన పాత్ర ఉందని బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షుడు జుట్ల శంకర్ కొనియాడారు. రాజ్యాంగం లిఖించడంలో అంబేద్కర్ తన శ్రమను ధార పోసినట్టు రాజ్యాంగాన్ని రక్షించడంలో, చట్టబద్ధమైన పాలన నిర్వహణ లో దళిత, పీడిత ప్రజానీకం కు అండగా నిలిచారని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కర్రెమ్ కుర్మయ్య పేర్కొన్నారు. మక్తల్ కేంద్రంలో అనేక దళిత ఉద్యమాల నిర్మాణం ఉన్నదని ఐక్య ఉద్యమాలు నిర్వహణతో భవిష్యత్తు రాజకీయ సమీకరణ మార్చే విధంగా దళిత శక్తి ఎదగాలని



వనపర్తి జిల్లా జాతర కమిటీ నాయకుడు పాండు అభిప్రాయపడ్డారు. మక్తల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరసింహ గౌడ్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రాం భారత ఉప ప్రధానిగా సేవలందించి జాతికి ఎనలేని గౌరవం తీసుకొచ్చారని ఆన ఆశలకు అనుగుణంగా ప్రయాణం చేద్దామని కోరారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావు అణగారిన వర్గాలకు వినలేని కృషి చేశారని ఆయన కృషి ద్వారా నేటికీ దళిత ప్రజా ప్రతినిధులు చట్టసభల్లో ప్రవేశిస్తున్నారని ఆయన ఆశయంలో భాగంగా కూతురు మీరా కుమార్ పార్లమెంట్ స్పీకర్గా రాణించారని కొనియాడారు. అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు జె.నర్సిములు మాట్లాడుతూ దళిత చైతన్యం గరిష్టంగా ఉన్నప్పటికీ చట్టసభలలో ప్రవేశంలో పాలనపరమైన విధానంలో తిరుగులేని శక్తిగా దళిత ప్రజా ప్రతినిధులు చలామణి లేనటువంటి సందర్భాలు ఉ న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా బాబు జగ్జీవన్ రావు ఆలోచన కనుగొనంగా నేటికీ సామాజిక సమన్యాయ ఫలాలు అందడం లేదని దళిత వర్గాల వర్గీకరణ అంశం ప్రధాన సమస్యగా ఉన్నదని వర్గీకరణ బాబు జగ్జీవన్ రావు సామాజిక సమన్యాయ రిజర్వేషన్ అమలు జరగాలని బాబు జగ్జీవన్ రామ్ ఆకాంక్షించారని, గుర్తు చేశారు. నేటికీ బాబు జగ్జీవన్ రావు ఆశయాలు, ఆలోచనలు, రాజ్యాధికార ప్రయాణంలో అందరు భాగం కావాలని తెలియజేశారు. టీ-ఎమ్మార్పీస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ ఆశయాలు ముందుకు తీసుకెళ్దామని అభిప్రాయపడ్డారు. ఎమ్మార్పీస్ జిల్లా మాజీ అధ్యక్షుడు జీర్గల్ నాగేష్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావు ఆలోచన కనుగొనగా ఎమ్మార్పీఎస్ ఉద్యమం నిర్మాణం అయిందని మాదిగలు మాదిగ ఉప కులాలు వర్గీకరణ ప్రధాన సమస్యగా ఉద్యమించాలని తద్వారా విద్యా, ఉపాధి రంగాల్లో సామాజిక సమన్యాయం అందుతుందని అభిప్రాయపడ్డారు. ఈ జయంతి నిర్వహణ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా నాయకులు కర్ని స్వామి, దేవరింటి నర్సింహ రెడ్డి, బలరాం రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కర్రెమ్ కురుమయ్య, కోశాధికారి విభీషణ్, ఉపాధ్యక్షులు జుట్ల ఆనంద్, ఎలిగాండ్ల బాలప్ప, రామనందా, బిఆర్ఎస్ పార్టీ మక్తల్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ చిన్న హనుమంతు, కాంగ్రెస్ నాయకులు కావలి తాయప్ప, ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు జీర్గాల నాగేష్, వనపర్తి జిల్లా జాతర కమిటీ కార్యవర్గం, బిఆర్ఎస్ పార్టీ ఎస్సి సెల్ యూత్ నాయకులు జె.సాగర్, చందపూర్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన ఎస్సై రవీందర్ నాయక్

- చలివేంద్రం నీళ్లదాత చిగుర్ల నరసయ్య స్వర్ణలత దంపతులు కుమారుడు సాయిరాజ్





నేరేడుచర్ల, ఏప్రిల్ 05(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల రాంపురం రోడ్ లో లక్ష్మీ సాయి సిరి సూపర్ మార్కెట్ ముందు ఏర్పాటు చేసిన చలివేంద్రమును ఎస్ఐ రవీందర్ నాయక్ ప్రారంబించారు. చలివేంద్రం కు సహకరించిన దాతలు టీచర్ చిగుర్ల నరసయ్య స్వర్ణలత దంపతులు కూతురు శాంతి ప్రియ కుమారుడు సాయిరాజ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షు లు కొణతం చిన్న వెంకటరెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ సరి కొప్పుల నాగేశ్వరరావు,చింతమల్ల సైదులు, వేమూరి నారాయణ, ఎలక సైదిరెడ్డి,సింగల్ విండో డైరెక్టర్ తాళ్ల సురేష్ రెడ్డి, పాండు నాయక్, గజ్జల కోటేశ్వరరావు, గుంజ సురేష్, చందా కిషన్, శ్రీనివాస్ చారి, సతీష్,యశ్వంత్, షాహిద్ వెంకటేశ్వర్లు, శ్రీను,పోరెడ్డి లింగారెడ్డి, జింకల భాస్కర్,సతీష్, సాయి కుమార్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు



ఆత్మకూర్, ఏప్రిల్ 05(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, ఆత్మకూర్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో మాజీ ఉపరాష్ట్రపతి దివంగత బాబు జగ్జీవన్ రావు 110 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా బాబు జగ్జీవన్ రావు చిత్రపటానికి ఆత్మకూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ ఆత్మకూర్ సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంఘాలు నాయకులు ఆధ్వర్యంలో బాబు జగ్జివన్ రావు జయంతి వేడుకలు

నేరేడుచర్ల, ఏప్రిల్ 05(తీన్మార్ న్యూస్): నేరేడుచర్లలోని అరబండి లక్ష్మీనారాయణ భవన్ లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సామాజిక రాజకీయ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక దోపిడి, కుల వివక్షతలపై, రాజకీయ విధానాలపై జీవితాంతం పోరాటం చేశారన్నారు. మనుధర్మంను వ్యతిరేకించుచు ప్రజా ఉద్యమాలు నిర్మించారని వీరి ఆశయ స్ఫూర్తితో ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇంజమూరు మల్లయ్య, టిడిపి మండల అధ్యక్షులు ఇంజమూరి వెంకటయ్య, ఎంఆర్పిఎస్ జిల్లా కార్యదర్శి ఎడవల్లి చంద్రయ్య, గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ కర్రీ సూర్యనారాయణ రెడ్డి, జడ్పీహెచ్ఎస్



హెచ్ఎం బట్టు మధు, బిఎస్పీ జిల్లా కన్వీనర్ రాపోలు నవీన్ కుమార్, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు, బిఎస్పి నాయకులు తక్కెళ్ళ నాగార్జున, కర్రి సతీష్ రెడ్డి, సిపిఎం టౌన్ కార్యదర్శి కోదమ గుండ్ల నగేష్, కెవిపిఎస్ నాయకులు మచ్చ సోమయ్య, గుర్రం ఏసు, తదితరులు పాల్గొన్నారు.

# తుక్కుగూడ సభను విజయవంతం చేద్దాం



ఆత్మకూర్, ఏప్రిల్ 05(తీన్మార్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా తుక్కుగూడలో శనివారం రోజు జరగబోయే తెలంగాణ జన జాతర భారీ బహిరంగ సభకు సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గం మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు శనివారం జరగబోయే జన జాతర సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివెల్లి విజయవంతం చేయాలని ఆత్మకూరు మండలం కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు రహమతుల ఒక ప్రకటనలో తెలిపారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలి

**– డి ఎస్ మహేష్**



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 05(తీన్మార్ న్యూస్): వెల్టూర్ గ్రామ పంచాయతీ భవన అవరణంలో డా,,బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డి ఎస్ మహేష్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం అనగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు.

ఉత్తమ పార్లమెంట్ మెంబర్ గా, కుల రహిత సమాజం కోసం, అహర్నిశలు పోరాడిన బాబు జగ్జీవన్ రామ్ అని, సంఘ సంస్కర్తగా, మాజీ ఉప ప్రధానిగా తన పరిపాలన దక్షతతో భారతదేశానికి విశేష సేవలు అందించిన మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలను స్మరించుకున్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, ఆంజనేయులు, శ్రీనివాసరెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు తిరుపతయ్య, గుండెల చంద్రమోహన్, గుండెల ఆంజనేయులు, బండి రాజు (రిపోర్టర్),జమ్ములయ్య, పట్నం సత్తయ్య, మల్లక్ సురేష్, బండి ప్రవీణ్, దయ్యాల అంజన్న, ఎరుకలి శాంతన్న, లింగమూర్తి, బాలరాజు, కుమ్మరి ప్రవీణ్, వెంకట్ రెడ్డి, యాదయ్య, రుక్మద్దీన్, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని బొంద పెడతాం

**– రేవంత్ రెడ్డి,మల్లికార్జున ఖర్గేలు, మాదిగ జాతి ద్రోహులు**

**– కరెప్పఅలియాస్ కళ్యాణ్ మాదిగ**

**– ఎమ్మార్పీఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు**



నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 05(తీన్మార్ న్యూస్): నారాయణ్ పేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గంలో పలు కార్యక్రమాలను, ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ నాయకుల పర్యటనలను తెలంగాణ రాష్ట్రంలో అడుగడుగునా అడ్డుకుంటాంమని, మాలలతో కుమ్మక్కై మాదిగలను రాజకీయంగా అనచివేస్తున్న రేవంత్ రెడ్డి కబర్ధర్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామని ఎమ్మార్పీఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు కరెప్ప అలియాస్ కళ్యాణ్ మాట్లాడుతూ పార్లమెంట్ సీట్లలో తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలకు కేటాయించకుండా మూడు సీట్లలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా రేవంత్ రెడ్డి మాదిగ సమాజానికి ద్రోహం చేశాడని అన్నారు. మాదిగలకు ఒక్క సీటు కేటాయించని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి మొండి వైఖరికి అలాగే నా ప్రతి ఎదుగుదలలో వెనంట ఉన్నారని అనేక వేదికల మీద మాట్లాడిన రేవంత్ రెడ్డి ఇప్పుడు మాదిగలకు అవకాశాలు ఇవ్వకుండా అవమాన పరుస్తూ నమ్మకద్రోహనికి పాల్పడ్డారని అన్నారు. మాదిగలకు ద్రోహం చేసిన పార్టిలన్నిటిని భూస్థాపితం చేశామని కాంగ్రెస్ పార్టీకి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఓడించడం కోసం మాదిగలంత ఏకమవుతమని అన్నారు. ఒక్క సీటు కూడా కేటయించని కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి వైఖరికి నిరసనగా నారాయణపేట జిల్లా కేంద్రంలో అంబెడ్కర్ చౌరస్తాలో నిరసన రాస్తారోకో దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు కరెప్ప అలియాస్ కళ్యాణ్ మాదిగ, నారాయణపేట టౌన్ అధ్యక్షులు బి.ఆనంద్ మాదిగ, ప్రధాన కార్యదర్శి టి.అశోక్ మాదిగ, ఉపాధ్యక్షులు ప్రవీణ్ మాదిగ, కె.వెంకటేష్ మాదిగ, కార్యవర్గ సభ్యులు భీంశప్పా మాదిగ, శ్రీను మాదిగ, నగేష్ మాదిగ, లక్ష్మణ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అందించిన సేవలు ఎనలేనివి

**– బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్**



పెబ్బేరు, ఏప్రిల్ 05(తీన్మార్ న్యూస్): దేశమాజీ ఉప ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు శుక్రవారం పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని సుభాస్ చంద్రబోస్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అందించిన సేవలు ఎనలేనివని పేర్కొన్నారు. స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త , భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ వర్ధన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సాగర్, జిల్లా యువజన నాయకులు గంధం రంజిత్ కుమార్, జిల్లా మైనార్టీ నాయకులు షకిల్, బీసీ సెల్ నాయకులు బురమోని రాములు, దయాకర్ రెడ్డి, యుగంధర్ రెడ్డిజగదీశ్వర్ రెడ్డి, కౌన్సిలర్లు అశ్విని సత్యనారాయణ, అక్కమ్మ, పట్టణ నాయకులు సునీల్ కుమార్, రజక నరసింహ, రాములు, మన్యం, ఎల్లారెడ్డి, వెంకటరత్నం నాయుడు, నరేందర్, రవీందర్ నాయుడు, భరత్, శివసాయి, సత్యనారాయణ రెడ్డి, రంగన్న యాదవ్, సహదేవ్, హరిబాబు, అశోక్, రాజ గౌడ్, బాలగౌడ్, గణేష్, బొట్టు శీను, గోవిందు, రాజు, సుగ్రీవ్ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయములో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు




వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 05(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయములో భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీమతి రక్షిత కే మూర్తి, ఐపిఎస్ బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారత రక్షణ శాఖ మంత్రిగా పనిచేసి దేశ శక్తిని ప్రపంచం ముందు వుంచారు. ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యుదయానికి అలుపెరగని కృషి చేసిన సంఘ సంస్కర్త బాబూ జగ్జీవన్ రామ్ అని ఎస్పీ తెలిపారు. బాబూ జగ్జీవన్ రామ్ కు నివాళులు అర్పించిన వారిలో వనపర్తి జిల్లా అడిషనల్ ఎస్పి రామదాసు తేజవత్, వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, కొత్తకోట సిఐ, ఆత్మకూరు సిఐ, జిల్లా రిజర్వు ఇనిస్పెక్టర్లు శ్రీనివాస్, అప్పలనాయుడు, ఆర్ఎస్ఐలు బి సి ఆర్ బి ఎస్సై, సిబ్బంది స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి జబ్బార్ ని పరామర్శ

**– కాంటెస్టడ్ స్వతంత్ర ఎమ్మెల్యే దయానంద్ ముదిరాజ్**



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 05(తీన్మార్ న్యూస్): వనపర్తి పట్టణం లో వనపర్తి నియోజకవర్గ కాంటెస్టడ్ ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ జిల్లా సిపిఎం పార్టీ ప్రధాన కార్యదర్శి జబ్బార్ ని వారి స్వగృహంలో పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎం పార్టీ లో నిరుపేద సామాన్య ప్రజల సమస్య ల పై ప్రజల పక్షానా పోరాడుతూ ప్రభుత్వం ఏదైనా ప్రజల సమస్య లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే వ్యక్తి జబ్బార్. ఈ మధ్య కాలంలో అనారోగ్యం కారణంగా నిమ్స్ లో చికిత్స నిమిత్తం స్వగృహం విచ్చేశారు. వారు మనోధైర్యం తో ఉండాలని చాలా మంది యువ నాయకులకు స్ఫూర్తి మార్గదర్శిగా మళ్ళీ ప్రజల మధ్య కు రావాలని కోరారు.

# గ్రంధాలయలు విజ్ఞాన బండాగారాలు



కనగల్, ఏప్రిల్ 05(తీన్మార్ న్యూస్): జేడీ.ఫౌండేషన్ ఆధ్వర్యంలో లైబ్రరీలు స్థాపించే ప్రక్రియలో భాగంగా నల్గొండ జిల్లాలోని, కనగల్ మండలం, యడవల్లి గ్రామంలో,హౌగ్రామస్తుల సహకారంతో జాయిన్ ఫర్ డెవలప్మెంట్ ఫౌండేషన్, తెలంగాణ కన్వీనర్ కవిత రెడ్డి ఆధ్వర్యంలో మరొక కొత్త కాళోజీ గ్రంధాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గడ్డం అనూప్ రెడ్డి ఉపన్యసిస్తూ యువత ఈ గ్రంధాలయం ఉపయోగించుకొని వివిధ విషయాలపై అవగాహన పెంచుకోవాలని సందేశం ఇచ్చారు. యడవల్లి యూత్ అసోసియేషన్ వ్యవస్థపాక అధ్యక్షులు కొరివి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రంధాలయం నిర్వహణలో అందరి సహకారం ఉండాలని కోరారు. ఇదే విధంగా మీ మీ గ్రామాలలో గ్రంధాలయాలు స్థాపించాలంటే ఫౌండేషన్ అధ్యక్షులు వివి. లక్ష్మీనారాయణను సంప్రదించవలసిందిగా తెలిపారు. ఈ విధంగా యువతలో, విద్యార్థులలో పఠనాసక్తి పెంపొందించటానికి ఇటువంటి మరిన్ని గ్రంధాలయాల ఏర్పాటు ఆవశ్యకతను వారు గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో జేడీ.ఫౌండేషన్ హైదరాబాద్ కన్వీనర్ కవిత రెడ్డి, ఫౌండేషన్ మెంబర్ నాగ మోహన్, యూత్ గౌరవ అధ్యక్షులు మరియు లైబ్రరీ ఇంచార్జ్ దోటి సైదులు, యూత్ అసోసియేషన్ సభ్యులు బోగరాజు శ్రీను, తోరకొప్పుల శేఖర్, ఎర్రుల స్వాతి రామ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కోర్వి శంకర్, మాజీ ఉప సర్పంచ్ పర్సనబోయిన రామకృష్ణ, శివదుర్గ ఫౌండేషన్ చైర్మన్ పర్సనబోయిన వెంకటేష్, గ్రామ పెద్దలు కర్నాటి జగత్, పోలోజు బిక్షం, కాడింగు ముత్యం, పోలె ఉమాపతి, జంగాల సురేష్ మరియు ఇతర సభ్యులు సైదులు, ఉపేందర్, అంజి, సునీల్, గోపి మరియు గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# తాడి చెట్టు మీద నుండి కింద పడి గీతా కార్మికుడికి తీవ్ర గ్రామాలు



రామన్నపేట, ఏప్రిల్ 05(తీన్మార్ న్యూస్): మండలంలోని మునిపంపుల గ్రామానికి చెందిన కూనూరు పాండు తండ్రి సత్తయ్య వయస్సు (48) సంవత్సరాలు అనే వ్యక్తి రోజు వారీ వృత్తిలో భాగంగా శుక్రవారం ఉదయం తాడి చెట్టు ఎక్కి కళ్ళు తీస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కాలు జారీ కింద పడటంతో వెంటనే గమనించిన తోటి గీత కార్మికులు వెంటనే దగ్గరలోని రామన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి తరలించారు. వైద్యుల పరిశీలనలో నడుము వెన్నుపూస మరియు ఎడమ కాలు కి బలమైన దెబ్బలు తగిలినట్టు నిర్ధారించారు. గీత కార్మికునికైన గాయాలు స్కానింగ్ రిపోర్ట్ ల ప్రకారం మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.

## సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు

# తుమ్మల భిక్షం రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

**– సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జీ నాగయ్య**




గోవిందరావుపేట: సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కామ్రేడ్ తుమ్మల భిక్షం రెడ్డి మృతి బాధాకరం అని పార్టీకి తీరని లోటు అని ఆశయాలు కొనసాగించాలి అని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జీ నాగయ్య అన్నారు. శుక్రవారం మండలం లోని కోటగడ్డ గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి అధ్యక్షతన మహా నాయకుడు బిక్షం రెడ్డి సంతాప సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య హాజరై మాట్లాడుతూ కమ్యూనిస్ట్ ప్రమాణలకు అనుగుణంగా సోషలిజం ఆశయ సాధనకు జీవితాంతం తన వంతు కృషి చేసిన నాయకుడు భిక్షం రెడ్డి అని అన్నారు. పార్టీ లో అనేక మంది సభ్యులను, కార్యకర్తలని నాయకులు గా తీర్చి దిద్దాడని అన్నారు.

ప్రజా ఉద్యమాలు నిర్మించే క్రమంలో అనేక నిర్బంధాలని ఎదుర్కొన్నాడని అన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా మొక్కవోణీ దీక్ష తో పార్టీ లో పని చేశాడని అన్నారు. కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్య పరుస్తూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్, హిందుత్వం మిలాఖత్ అయి ప్రజా సంపదను కొల్లగొడుతున్నారని అన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణా రెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ భిక్షం రెడ్డి కమ్యూనిస్ట్ పార్టీ తొలి రోజుల్లో ములుగు తాలూకా సభ్యుడిగా పని చేశాడని తన లాంటి యువకులను వెన్ను తట్టి ఉద్యమం లో ప్రోత్సహించిన నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమం లో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవి కుమార్,జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట రెడ్డి, సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి చింతామళ్ళ రంగయ్య, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ, రత్నం రాజేందర్, గోవిందరావుపేట మండలం ఎం పి పి సూడి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాలడుగు వెంకట కృష్ణ, టీ డి పి రాష్ట్ర నాయకులు అనంతరెడ్డి,కుటుంబం సభ్యులు తుమ్మల కృష్ణ రెడ్డి, అతని భార్య అనసూర్య, తుమ్మల సుధాకర్,జిల్లా కమిటీ సభ్యులు చిట్టీ బాబు, రఘు పతి, వాసు, గఫుర్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 350 మంది పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనజాతర సభను విజయవంతం చేయాలి

**– మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య**


జన జాతర సభను విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు.

మల్హర్ రావు: రేపు తుక్కుగూడలో జరిగే జనజాతర సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జన జాతర భారీ బహిరంగ సభలో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కార్గే, రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఐటి పరిశ్రమల శాఖ మంత్రి తోపాటు మంత్రులు,ఎమ్మెల్యేలు హాజరవుతారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ మెన్ ఫెస్టోను విడుదల చేస్తారని వివరించారు.మండలంలోని కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని

# నీటి కోసం మూగజీవాల తండ్లాట

**– నిరుపయోగంగా నీటి తొట్టిలు**

**– నిర్వహణ గాలికి వదిలేసిన అధికారులు**

**– ఉపయోగంలోకి తీసుకరావాలని పశుపోషకుల వేడుకోలు**



మల్హర్ రావు: వేసవిలో మూగజీవాలు నీటి కోసం తండ్లాడుతున్నాయి.ప్రభుత్వం జాతీయ ఉపాధిహామీ పథకంలో జీవాల దాహార్తి తీర్చడానికి గిరిజన తండాలు,గ్రామాల్లో నీటి తొట్టిలు నిర్మించింది.సంబంధించిన అధికారులు వీటి నిర్వహణ గాలికొదిలేయడంతో మూగజీవాలు తాగునీటి కోసం తండ్లాడుతున్నాయి.కొన్ని చోట్ల నీటి తొట్లు శితిలావస్థకు చేరగా, మరికొన్ని నిర్మాణాలు నాసిరకంగా చేయడంతో దెబ్బతిన్నాయి.దీంతో పశు పోషకులు జీవాల దాహార్తి తీర్చడానికి అవస్థలు పడుతున్నారు. మండలంలో మొత్తం 15 గ్రామపంచాయితీల్లో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం అమల్లోకి వచ్చినప్పటి నుంచి 2019 వరకు పల్లెల్లో మూగజీవాల సంఖ్యకు అనుగుణంగా సుమారుగా 16 వరకు నీటి తొట్లు నిర్మించారు.మండలంలో తాడిచెర్ల, మల్లారం,ఇప్పలపల్లి, వళ్లెంకుంట,నాచారం,రుద్రారం తదితర గ్రామాల్లో నీటి తొట్టిలు నిరుపయోగంగా చెత్త,చెదారం,పిచ్చి మొక్కలతో శితిలావస్థకు చేరాయి.రోజురోజుకూ ఎండ తీవ్రత పెరగడంతో పశువుల దాహార్తిని తీర్చడానికి పశు పోషకులు పశువులను బోర్ బావులు, చెరువుల్లోకి తీసుకెళ్లి నీటిని తాగిస్తున్నారు. మండల వ్యాప్తంగా పశువులు సుమారుగా 18,670 ఉన్నాయి. అడవికి మేతకు వెళ్లి తాగునీటి కోసం అల్లాడుతున్నాయి.అయినా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని పశుపోషకులు వాపోతున్నారు.ఎండలు దంచి కొట్టడంతో తాడిచెర్ల, మల్లారం,వళ్లెంకుంట,కుంభంపల్లి, రావుపల్లి,పివినగర్,ఇప్పలపల్లి, కేశారంపల్లి తదితర గ్రామాలకు వరప్రదాయిన మానేరు సైతం చుక్క నిరులేక ఎడారిగా మారింది.చెరువులు,కుంటలు,వాగులు,వంకలు పూర్తిగా ఎండిపోయాయి తాగునీటి కోసం పశువులు ఊళ్ళోకి వచ్చి అల్లాడుతున్నాయి.కొంతమంది రైతులు పశువుల దాహార్తి తీర్చడానికి బోర్ వబావుల వద్ద నీటిని నిల్వగా ఉంచి పశువుల దాహార్తి తీర్చుతున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయితీ అధికారులు స్పందించి నీటి తొట్టిలకు మరమ్మతులు చేసి ఉపయోగంలోకి తీసుకరావాలని పశుపోషకులు కోరుతున్నారు.

# ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలను నెరవేరుస్తాం

- త్వరలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ
- ఎంపీ అభ్యర్థి చల్లా వంశీన్న 2లక్షల మెజార్టీతో గెలుపే లక్ష్యం
- బిఆర్ఎస్ బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు
- సొంతగూటికి చేరిన మదనాపురం ఎంపీపీ పద్మావతి వెంకట్ నారాయణ
- ఎంపీఅభ్యర్థి మద్దతుగా దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో జోరుగా చేరికలు





దేవరకద్ర ప్రతినిధి, ఏప్రిల్ 05(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారంటీలను నెరవేర్చిందని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ప్రజలకు ఇచ్చిన అన్ని గ్యారెంటీలను నెరవేరుస్తామని, వీటితోపాటు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గం, మదనాపురం మండలం, నుండి బిఆర్ఎస్ పార్టీకి చెందిన మండల ఎంపీపీ పద్మావతి వెంకట్ నారాయణ, మాజీ ఎంపిటిసి మాసన్న, నెల్విడి ఎంపిటిసి కురుమన్న, మండల మాజీ అధ్యక్షులు వడ్డే రాములు, గోపాన్ పేట్ ఎంపీటీసీ కిషన్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ శంకర్, మండల మైనార్టీ అధ్యక్షులు రహీం, సింగిల్ విండో డైరెక్టర్ నాగేంద్రం, రైతు సంఘం అధ్యక్షులు రవీందర్ రెడ్డి, నెల్విడి గ్రామ మాజీ కమిటీ అధ్యక్షులు పరశురాములు, మాజీ ఉపసర్పంచ్ స్వామి గౌడ్, మాజీ సర్పంచ్ మల్లేష్, దుప్పల్లి గ్రామం నుండి కోటయ్య చారి, వార్డ్ మెంబర్ గొల్ల లక్ష్మణ్, పల్లెపాగు మహేష్, పల్లెపాగు సాయన్న, తిరుమలయ్య పల్లి గ్రామం పరశురాములు మరియు బిజెపి నుండి వాకిటి రాములు, నరేష్, శ్రీను, చెంద్రారాయుడు వీరితోపాటు వందలాది మంది బిఆర్ఎస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు మండల నాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి, మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా జియంఆర్, వంశీచంద్ రెడ్డి లు ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన కు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ మహబూబ్నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి రెండు లక్షల ఓట్ల భారీ మెజార్టీతో గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో, పెద్ద ఎత్తున ఘన విజయం సాధించబో తుందని పేర్కొన్నారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బిజెపి పోటీనే కాదని, టిఆర్ఎస్ పార్టీకి డిపాజిట్ రాదని తెలిపారు. దేశాన్ని పదేళ్లు పరిపాలించిన బిజెపి పార్టీ దేశాన్ని అన్ని రంగాల్లో అధోగతి పాలు చేసిందని, ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని యువతను మోసం చేసిందని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని రైతులను మోసం చేసిన బీజేపీ పార్టీకి, మరియు పూటకో పార్టీ మారే బిజెపి అభ్యర్థి డీకే అరుణకు ఓటు అడిగే నైతిక హక్కు లేదని జియంఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగన్న మరియు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిసిన యాదవ సంఘం పెద్దలు



రామన్నపేట, ఏప్రిల్ 05(తీన్మార్ న్యూస్): మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామం శ్రీకృష్ణ గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం నూతనంగా ఎన్నికైన సందర్భంగా, యాదవ సంఘం సభ్యులు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ను మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు. అదేవిధంగా సంఘం యొక్క సమస్యలను, అవసరాలను వివరించగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తీర్పాల మలయ్య యాదవ్, కార్యదర్శి బెల్లి లింగస్వామి యాదవ్, ఉపాధ్యక్షులు రేపాక లింగస్వామి యాదవ్, డైరెక్టర్లు సాగర్ల శేఖర్ యాదవ్, జాల చంద్రయ్య యాదవ్, దగ్గుల గోపాల్ యాదవ్, మచ్చ మహేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రెండురోజులు వడగాల్పులు..

## బయటకు రావొద్దని హెచ్చరిక..!

హైదరాబాద్: హైదరాబాద్‌తో పాటు తెలంగాణలో రాగల రెండురోజులు వడగాలులు వచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అదే సమయంలో ఎండల తీవ్రత సైతం రెండు, మూడు డిగ్రీలు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని పేర్కొంది.

రాష్ట్రంలో ఎండలు 43డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయని.. ఉదయం 11 నుంచి సాయంత్రం 4.30 గంటలకు ప్రజలు బయటకు రావొద్దని హెచ్చరించింది. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లే జాగ్రత్తలు తీసుకోవాలని.. ఎల్లుండి తర్వాత ఉష్ణోగ్రతలు కాస్త తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని తెలిపింది. శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ జిల్లాల్లో వడగాలులు వీస్తాయని పేర్కొంది. ఆదివారం ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ వడగాలులు వీస్తాయని తెలిపింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. అలాగే, ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది.



రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో అక్కడక్కడ వేడి, తేమతో కూడిన పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని చెప్పింది. 9న ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వివరించింది. ఇదిలా ఉండగా.. శుక్రవారం నల్గొండ జిల్లాలోని ఇబ్రహీంపేటలో 43.5, కనగల్‌లో 43.4, మాడుగులపల్లిలో 43.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్లు టీఎస్‌డీపీఎస్ వివరించింది.

# 'బిల్డాక్స్'కు 'రెరా' ట్రిబ్యునల్ ఝలక్

- రూ.3.96 కోట్ల భారీ జరిమానా
- తప్పుడు ప్రచారంతో రియల్ మోసాల ఫలితం

హైదరాబాద్: సామాన్య, మధ్య తరగతి ప్రజల సొంతింటి కలలను ఆసరా చేసుకొని రియల్ ఎస్టేట్ మోసాలకు పాల్పడుతున్న హఫీజ్‌పేటలోని బిల్డాక్స్ ప్రయివేట్ లిమిటెడ్‌కు తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (టీఎస్‌రెరా) ట్రిబ్యునల్ ఝలక్ ఇచ్చింది. ఆ సంస్థ కార్యకలాపాలపై కన్నెర్ర చేసింది. గతంలో ఎన్నడూ లేనట్టు రూ. 3 కోట్ల 96 లక్షల 39 వేల 600 జరిమానాగా విధించింది. గురువారం మాసబ్‌ట్యాంక్‌లోని 'రెరా ట్రిబ్యునల్' కార్యాలయంలో 'బిల్డాక్స్' సంస్థ మోసాలపై రెండోసారి విచారణ జరిగింది. ట్రిబ్యునల్ చైర్‌పర్సన్ డాక్టర్ ఎన్ సత్యనారాయణ, సభ్యులు కే శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ జన్ను నేతృత్వంలో ఈ విచారణ జరిగింది. 'బిల్డాక్స్' సంస్థ హఫీజ్‌పేటలోని సర్వే నెంబర్ 80లో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా వెంచర్లు వేసి, అమ్మకానికి పెట్టింది. దీనిపై 'రెరా'కు పలు ఫిర్యాదులు అందాయి. పలుమార్లు నోటీసులు జారీ చేశారు. ఆ సంస్థ స్పష్టమైన వివరణ ఇవ్వలేదు. ఫేస్‌బుక్‌లో ఆ సంస్థ ఇస్తున్న ప్రకటనను నిలిపివేయాలని గతంలోనే 'రెరా ట్రిబ్యునల్' ఆదేశించింది. ఆ ఉత్తర్వుల్ని ధిక్కరిస్తూ, ఇప్పటికీ ఆ ప్రకటనను ఫేస్‌బుక్‌లో 'బిల్డాక్స్' సంస్థ కొనసాగిస్తూనే ఉంది. గతంలో ఫిర్యాదుదారులు, బిల్డాక్స్ ప్రతినిధులను పిలిచి తప్పులు సవరించుకొనేందుకు ట్రిబ్యునల్ పలు అవకాశాలు ఇచ్చింది. అయినా బిల్డాక్స్ యాజమాన్యం 'రెరా' ఆదేశాలను ఏమాత్రం పట్టించుకోలేదు. ప్రజలకు తప్పుడు సమాచారం చేరవేస్తూ, వ్యక్తుల నుంచి నగదు వసూళ్ళకు పాల్పడుతున్నట్లు గ్రహించిన 'రెరా' చట్టంలోని పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, గురువారం తుది విచారణ జరిపి భారీ జరిమానా విధించింది. దీనిపై బిల్డాక్స్ తరపు న్యాయవాదులు కౌంటర్ దాఖలు చేయడానికి మూడు వారాల సమయం కావాలని కోరారు. దీన్ని రెరా ట్రిబ్యునల్ తిరస్కరించి, తుది ఉత్తర్వులు ఇచ్చింది. ఈ ప్రాజెక్ట్ విషయంలో ఎలాంటి ప్రకటనలు, మార్కెటింగ్, విక్రయాలు కొనసాగించరాదనీ, ఫేస్‌బుక్ ప్రకటనలు వెంటనే తొలగించాలని ఆదేశించింది.

# కోతులు చనిపోయిన ఘటనపై కలెక్టర్

## హరిచందన తీవ్ర ఆగ్రహం

- విచారణ అధికారిగా అదనపు కలెక్టర్ పూర్ణచందర్ నివేదిక

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్ హిల్ కాలనీలో తాగునీటి ట్యాంకులో కోతులు పడి చనిపోయిన సంఘటనపై జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై నందికొండ మున్సిపల్ కమిషనర్, నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లకు ఆమె షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అంతేకాక స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ.పూర్ణచందర్ ను విచారణ అధికారిగా నియమించారు. సంఘటనపై తక్షణమే పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి నివేదిక సమర్పించాలని ఆమె ఆదేశించారు. దీనితో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గురువారమే నందికొండ హిల్ కాలనీని సందర్శించి విచారణ చేపట్టి తన నివేదికను సమర్పించారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విచారణ నివేదిక ప్రకారం నాగార్జునసాగర్ విజయ విహార్ హిల్ కాలనీలో కోతులు పడి చనిపోయిన వాటర్ ట్యాంక్ ద్వారా కేవలం 9 గృహాలకు మాత్రమే తాగునీరు సరఫరా అవుతున్నట్లు తన విచారణలో తేలిందని, ఈ ఇండ్లలో 49 మంది మాత్రమే ఉన్నారని వెల్లడించారు. మొత్తం హిల్ కాలనీలో 3 పెద్ద ట్యాంకులు ఉన్నాయని, 2 హిల్ కాలనీకి, మరొకటి పైలాన్ కాలనికి తాగునీరు అందిస్తున్నాయని, కోతులు పడి చనిపోయిన తాగునీటి ట్యాంకు ప్రత్యేకంగా ఉందని, ఇది కేవలం 9 ఇండ్లకు మాత్రమే తాగునీటిని సరఫరా చేస్తున్నట్లు తన విచారణలో తెలిసిందని పేర్కొన్నారు. సంఘటన జరిగిన వెంటనే నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు కోతులు పడి చనిపోయిన నీటి ట్యాంకు నుండి నీరు



రావటం లేదని గుర్తించడం జరిగిందని, ఈ నెల 3 తేదీన మధ్యాహ్నం 2 గంటలకు ఈ విషయాన్ని గమనించడం జరిగిందని, తక్షణమే నీటి సరఫరా నిలిపివేయడమే కాకుండా, చనిపోయిన కోతులను తొలగించినట్లు వెల్లడించారు.

అంతేకాక మిషన్ భగీరథ ప్రధాన ఇంట్రా పైపులైన్ తో ఉన్న లింకును కూడా తీసివేయడం జరిగిందని, ఈ సంఘటన వల్ల ఇప్పటివరకు ఎవరికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తలేదని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సైతం హిల్ కాలనీని సందర్శించి ప్రజల ఆరోగ్య పరిస్థితిపై సమీక్షించడం జరిగిందని, ఆరోగ్య శాఖ ద్వారా అవసరమైన మందులు కూడా సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. అలాగే 9 గృహాలకు సంబంధించిన ప్రజలకు తాగునీరు అందించేందుకు ప్రత్యామ్నాయ పైపులైను ఏర్పాటు చేయడం జరిగిందని తన విచారణ నివేదికలో పేర్కొన్నారు.

# పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి..

- రూరల్ పోలీస్ స్టేషన్ ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ..
- ఎస్పీ అఖిల్ మహాజన్..

వేములవాడ రూరల్: పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి.. వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.. గురువారం పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్లో పలు రికార్డులను పరిశీలించి, స్టేషన్లో గల పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని త్వరితగతిన వాటిని పూర్తి చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి నేరాలు జరుగుతున్నాయనే అంశాలను అడిగి తెలుసుకొని నేరాల నియాత్రణకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ%ొా% పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా అధికారులు ,సిబ్బంది విధులు నిర్వహించాలని అన్నారు. బ్లూకోట్స్ ,పెట్రో కార్ సిబ్బంది 24 గంటలపాటు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని,విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకరవలన్నారు. రాబోయే లోక్ సభ ఎన్నికల సందర్భంగా ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా, ఎన్నికల సమయంలో సమస్యలును సృష్టించిన వారి పై పూర్తి నిఘా ఉంచాలన్నారు.



పోలీస్ స్టేషన్ పరిధిలోని నేరస్తుల, రౌడీ షీటర్ల వివరాలు,స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకున్నారు.గతంలో ఎన్నికల సమయంలో గొడవలు చేసిన లేదా అల్లర్లను సృష్టించి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే వారిపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని,వారిని సంబంధిత అధికారుల ఎదుట బైండోవర్ చేయాలన్నారు.గ్రామ పోలీస్ అధికారులు, సిబ్బంది తరచు గ్రామాలు,సమస్యాత్మక గ్రామాలను పర్యటిస్తూ లా అండ్ ఆర్డర్ సమస్యలు, గొడవలు సృష్టంచే అవకాశం ఉన్న వారిపై దృష్టిసారించాలన్నారు.

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లో జిల్లా , కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్,రూట్ మార్చ్ లు నిర్వహించి ఓటర్ల కు భద్రతా భావాన్ని కలిగించాలన్నారు. ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రాచరి, సి.ఐ శ్రీనివాస్,ఎస్.ఐ మారుతి, సిబ్బంది ఉన్నారు.

# హైదరాబాద్‌లో పిఎస్ఆర్ టెక్ సెంటర్ ఏర్పాటు

- ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్: ఆధునిక టెక్నాలజీ యుగంలో వినూత్న సాంకేతికతకు పేరొందిన చెందిన పిఎస్ఆర్ టెక్ హబ్ నగరంలో తన గ్లోబల్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. హైటెక్స్‌లో ఏర్పాటు చేసిన దీనిని గురువారం రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లాంచనంగా ప్రారంభించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ క్లయింట్‌లకు మరింత మెరుగైన సేవలు అందించడం, మరింత సమర్ధవంతంగా పని చేయడం తద్వారా మెరుగైన పరిష్కారాలను అందించడంలో ఈ గ్లోబల్ డెలివరీ సెంటర్ దోహద పడుతుందని పిఎస్ఆర్ టెక్ హబ్ ఛైర్మన్, ఎండి పుల్లూరి శ్రీరంగారావు తెలిపారు. ఇటీవల రైటిఫై సొల్యూషన్స్, ఐడెన్సిస్ టెక్నాలజీస్ అనే మరో రెండు కంపెనీలను కొనుగోలు చేయడం




పిఎస్ఆర్ టెక్ హబ్‌ను మరింత పటిష్టం చేసిందని పిఎస్ఆర్ టెక్ హబ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజ్ తెలిపారు.

# పర్యావరణాన్ని పరిరక్షించాలి

- చిన్నారెడ్డి

వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 05(తీన్మార్ న్యూస్): ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి పర్యావరణాన్ని పరిరక్షించుకోవలసిన బాధ్యత అందరిపై ఉందని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి అన్నారు. జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రానికి చెందిన టైలర్ మన్యం పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలకు బట్టతో తయారు చేసిన బ్యాగులను ఉచిత పంపిణీ కార్యక్రమానికి చిన్నారెడ్డి పాల్గొన్నారు. సంచులు పంపిణీ చేసి అభినందించారు.



# కాంగ్రెస్ లో కరీంనగర్ పంచాయితీ

కరీంనగర్: టాపాసులు రెడీ అయ్యాయి.. అంటుపెట్టడానికి కాంగ్రెస్ కార్యకర్తలంతా అగ్గిపెట్టెలతో రెడీగా ఉన్నారు. కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా ఈ పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు, మంత్రి పొన్నం ప్రభాకర్ బలపరిచిన 'వెలిచాల రాజేందర్ రావు'కే టికెట్ ఖాయం అని అంతా అనుకున్నారు. ప్రకటన ఆలస్యం ధూంధాం చేయడానికి కాచుకుకూర్చున్నారు. కానీ అందరూ ఆమోదించిన వెలిచాలను కాదని.. హుస్నాబాద్ లో ఓసారి ఓడిపోయిన..

ఆ నియోజకవర్గానికి మాత్రమే పరిమితమైన రెడ్డి సామాజికవర్గ నేత 'అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి' పేరు సడెన్ గా కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా తెరపైకి రావడాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు, నేతలు జీర్ణించుకోవడం లేదు. అసలేమైంది? ఎందుకిలా అభ్యర్థిని మార్చుతున్నారన్న అయోమయంలో నేతలంతా హతాషులవుతున్న పరిస్థితి నెలకొంది. కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్ రావు పేరు ఖరారైందని.. ఇటీవల రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం, ఉత్తమ్, శ్రీధర్ బాబులు హైదరాబాద్ లో భేటిలో ఫైనల్ చేశారని సమాచారం అందింది. దీంతోపాటు వెలిచాలకు ఈ విషయం చేరవేయడంతో ఆయన లాంచింగ్ కు ఘనంగా ఏర్పాట్లు చేసుకున్నారు. కార్యకర్తలు, నేతలంతా సంబరంగా సంతోషపడుతున్నారు. అంతా హ్యాపీగా సాగుతున్న వేళ సడెన్ గా రెడ్డి సామాజికవర్గానికి చెందిన అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి పేరు తెరపైకి రావడంతో కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ నేతలంతా షాక్ అయిన పరిస్థితి నెలకొంది. కరీంనగర్ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్ పేరు దాదాపు ఖరారైందని.. గల్లీ నుంచి ఢిల్లీదాకా సంకేతాలు పంపించి..

ఆయన అభిమానులు సర్వం సిద్ధం చేసుకున్న ఈ సమయంలో చివరి నిమిషంలో ప్రవీణ్ రెడ్డి పేరు రావడంతో కార్యకర్తలు, నేతలంతా షాక్ అవుతున్న పరిస్థితి నెలకొంది. జిల్లా కీలక మంత్రి పొన్నం ప్రభాకర్, ముగ్గురు ఎమ్మెల్యేలు కవ్వంపల్లి, మేడిపల్లి సత్యం, మిగతా నియోజకవర్గ ఇన్ చార్జీలు ముక్తకంఠంతో రాజేందర్ రావు అభ్యర్థిత్వానికి మద్దతునిచ్చారు. ఆరు నియోజక వర్గాల ఇన్ చార్జీలు రాజేందర్ కి మద్దతుగా లేఖలు అధిష్టానానికి పంపించారు. మొదటి నుంచి కరీంనగర్ అంటే వెలిమల ఆధిపత్యమే నడుస్తోంది. ఇక్కడ అత్యధికంగా గెలిచింది వెలమ సామాజికవర్గ నేతలే.. ఇక్కడ గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్న వెలిచాల రాజేందర్ రావుకే టికెట్ ఇవ్వాలని నేతలంతా ప్రతిపాదన చేశారు. దీనికి సానుకూలంగా అంతా ఓకే చెప్పి నిర్ణయం వెలువడుతున్న ఈ తరుణంలో ఇప్పుడు ఉన్నట్టుండి ప్రవీణ్ రెడ్డి పేరు తెరపైకి రావడం కాంగ్రెస్ వర్గాలను అయోమయానికి గురిచేస్తోంది. దీన్ని కాంగ్రెస్ శ్రేణులంతా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.. ఏం జరిగిందో తెలుసుకోవడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రాజేందర్ రావుకే టికెట్ ఇవ్వాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పైన తీవ్ర ఒత్తిడి తీసుకొస్తున్నారని సమాచారం. ఇక 3 ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్ చార్జీలు సపోర్టు చేసిన వ్యక్తిని కాదని ప్రవీణ్ రెడ్డిని అభ్యర్థిగా ఎంపిక చేయడంపై మంత్రి పొన్నం ప్రభాకర్ సహా నేతలంతా గుస్సా అయినట్టు ప్రచారం సాగుతోంది. ఈ మేరకు తమ నిరసనను అధిష్టాన వర్గానికి తెలియజేసినట్టు సమాచారం. అధిష్టానంతో తాడోపేడో తేల్చుకోవడానికి రెడీ అయినట్టుగా తెలుస్తోంది..వెలమల కోటలో అందరూ సపోర్టు చేసిన వెలిచాల రాజేందర్ రావును కాదని.. రెడ్డి సామాజికవర్గానికి చెందిన అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డికి ఎందుకు టికెట్ కేటాయిస్తున్నారు? ఒక నియోజకవర్గ నేతను పార్లమెంట్ బరిలో దింపడం బండి సంజయ్ ను గెలిపించడానికేనా? అన్న చర్చ కార్యకర్తలు, నేతలు, నియోజకవర్గంలో సాగుతోంది. వెలిచాలకే టికెట్ అని సీఎంవో నుంచి సైతం ఇన్ఫర్మేషన్ ఇచ్చి మరీ ఇప్పుడు అభ్యర్థిని మార్చింది ఎవరన్న ప్రశ్న కాంగ్రెస్ శ్రేణులను తొలుస్తోం

# అసంతృప్తులను ఏకం చేస్తున్న బీజేపీ

హైదరాబాద్: తెలంగాణ బిజెపి అసంతృప్తులను యాక్టివ్ చేస్తుందా? ఏ నియోజకవర్గంలో అసంతృప్తి లేకుండా చేసుకునే ప్రయత్నం చేస్తుందా? నేతల మధ్య సమన్వయం ఏర్పాటు చేసి గెలుపే లక్ష్యంగా పార్టీ అడుగులు వేస్తుందా? జాతీయ నాయకత్వం రాష్ట్ర నాయకత్వానికి ఎలాంటి డైరెక్షన్ ఇచ్చింది? పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ ఎలాంటి వ్యూహాలను అవలంబిస్తున్నారు? ఇంతకీ పార్టీ వర్గాల్లో ఎలాంటి చర్చ జరుగుతుంది?

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు దక్కించుకోవడానికి బిజెపి మాస్టర్ ప్లాన్ వేస్తుంది. ఎన్నికల్లో గెలవాలంటే ప్రత్యర్థులపై వ్యూహాలు రచించడమే కాదు.. సొంత పార్టీ నేతల మధ్య సమన్వయం చేయడమే లక్ష్యంగా పెట్టుకొని కాషాయ పార్టీ పనిచేస్తుంది. కీలకమైన నేతలు ఎవరు కూడా అసంతృప్తిగా ఉండకుండా చూసుకోవాలనే నిర్ణయానికి వచ్చింది. అందులో భాగంగా పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఎవరెవరు అసంతృప్తిగా ఉన్నారో పార్టీ ఎన్నికల ఇంచార్జ్ ఆరా తీస్తున్నారు. ఎవరైతే యాక్టివ్ గా లేరో ఆ నేతలను యాక్టివ్ చేయడానికి నేరుగా పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ అభయ్ పాటిల్ రంగంలోకి దిగుతున్నారు.

ఇప్పటికే ఎమ్మెల్యే రాజాసింగ్ నివాసానికి వెళ్లిన అభయ్ పాటిల్..... హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లో యాక్టివ్ గా పనిచేయాలని కోరినట్లు తెలుస్తుంది. ఇప్పటివరకు రాజాసింగ్ ప్రచారంలో కూడా పాల్గొనలేదు. అసలు ప్రచారనికి ఎందుకు రావడం లేదు... మీకు ఎలాంటి సమస్యలున్నాయి? ఎందుకు అసంతృప్తిగా ఉన్నారు? అనే అంశాలను రాజసింగ్ వద్ద ఎన్నికల ఇంచార్జ్ అభయ్ పాటిల్ అరా తీసినట్లు సమాచారం. అయితే పార్లమెంట్ అభ్యర్థి ఎంపిక విషయం కనీసం తనను సంప్రదించలేదని రాజసింగ్ రాష్ట్ర నాయకత్వం పైన అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. పార్టీలో సీనియర్ ఎమ్మెల్యేగా ఉన్న తనకు సరైన గౌరవం ఇవ్వడం లేదని ఎన్నికల ఇన్చార్జి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తుంది. అయితే రాజసింగ్ వ్యక్తం చేసిన సమస్యలన్నిటిని కూడా జాతీయ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఇక రానున్న పార్లమెంటు ఎన్నికల్లో హైదరాబాద్ పార్లమెంటుతో పాటుగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేయాలని పాటిల్....రాజా సింగ్ సూచించారు. దీంతో ఇకనుండి యాక్టివ్ గా పనిచేస్తానని రాజసింగ్ కూడా ఎన్నికల ఇన్చార్జికి హామీ ఇచ్చినట్లు సమాచారం.

వాయిస్

అయితే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి నియోజకవర్గంలో పార్టీ నేతల మధ్య అంతర్గత విభేదాల వల్లే ఎన్నికల్లో ఓడిపోయామని గుర్తించిన పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్..... ఇక ప్రతి అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎలాంటి విభేదాలు ఉండకుండా ఓట్ బ్యాంకు బిజెపికి అనుకూలంగా మల్చుకునే విధంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులతో కూడా సమావేశమయ్యారు. పార్లమెంటు ఎన్నికలను జాతీయ నాయకత్వం తెలంగాణలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న తరుణంలో ప్రతి నియోజకవర్గంలో కష్టపడి పని చేయాలని అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన నేతలకు అభయ్ పాటిల్ దిశా నిర్దేశం చేసినట్లు తెలస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థుల దగ్గర కూడా పార్టీలో ఎలాంటి అంతర్గత విభేదాలు ఉన్నాయని ఆరా తీసినట్లు పార్టీ వర్గాల్లో కూడా చర్చ జరుగుతుంది. విభేదాలను అన్నిటిని పక్కకు పెట్టి పార్టీ గెలుపు కోసం పనిచేయాలని నేతలందరికీ ఆదేశాలు ఇచ్చినట్టు సమాచారం. అయితే పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జిగా నియమితులైన తర్వాత రాష్ట్రానికి వచ్చిన అభయ్ పాటిల్ పార్టీని చక్కదిద్దే పనిలో పడ్డారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కొన్ని పొరపాట్ల వల్ల ఓడిపోయామని గ్రహించిన ఇంచార్జ్.. అలాంటి పొరపాట్లకు పార్లమెంట్ ఎన్నికల్లో తావు లేకుండా ప్రయత్నం చేస్తున్నారు.

ఎండ్ వాయిస్

ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టుకోలేరు అన్నట్టుగా ... సొంత పార్టీలో అసంతృప్తులు ఉంటే ఎన్నికల్లో గెలవడం కూడా కష్టమని భావించి ఎక్కడికి అక్కడ బుజ్జగింపులకు ఇంచార్జీ తెరలేపారు. మరి పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి నేతలందరూ అంతర్గత విభేదలను విడిచి ఏకతాటి పైకి వస్తారా... జాతీయ నాయకత్వం ఆశించిన విధంగా మెజార్టీ స్థానాలు సాధిస్తారా ..వేచి చూడవలసిందే.

# ఏనుగుల దాడి... ఇద్దరు మృతి



అదిలాబాద్:: కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఏనుగులు భయోత్పాతాన్ని సృష్టిస్తున్నాయి. ప్రజలు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. బుధారం సాయంత్రం ఒక రైతును తొక్కి చంపిన ఏనుగులు ఈ ఉదయం కూడా మరో రైతుపై దాడి చేశాయి. ఇద్దరు రైతులు స్పాట్‌లోనే మృతి చెందడంతో ప్రజలు వణికిపోతున్నారు. ఎవరూ బయటకు రావద్దని ప్రజలకు హెచ్చరిస్తున్నారు. ఇతర్రాష్ట్రాల నుంచి వచ్చిన ఏనుగులు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పంటలు నాశనం చేస్తున్నాయి. కనిపించిన వారిపై దాడి చేస్తున్నాయి. బుధవారం ఒకర్ని , ఈ ఉదయం మరొకర్ని బలి తీసుకున్నాయి. బుధారం సాయంత్రం పొలానికి వెళ్లిన అల్లూరి శంకర్ అనే రైతులను ఏనుగులు తొక్కి చంపేశాయి. ఈ ఘటన మరువక ముందే మరో రైతు ప్రాణాలు తీశాయి గజరాజులు.

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని పెంచికల్‌పేట్ మండలం కొండపల్లి రైతు ఉదయాన్ని పొలానికి వెళ్లాడు. ఆయనపై దాడి చేసిన ఏనుగులు చంపేశాయి. పెంచికల్ పేట్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన కారు పోచయ్య(50)అనే రైతు ఈ ఉదయం పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లాడు. కరెంటు మోటర్ వేస్తున్న క్రమంలో అతనిపై ఏనుగు దాడి చేశాయి. ఈ దాడిలో పోచయ్య స్పాట్‌లోనే ప్రాణాలు వదిలేశాడు. ఏనుగులు దాడి గుర్తించిన స్థానికులు హడావుడి చేసి వాటిని తరిమేశారు. వెళ్లి చూస్తే అప్పటికే పోచయ్య చనిపోయినట్టు గుర్తించారు. స్థానికులు కేకలు వేయడంతో సమీప అటవీ ప్రాంతంలోకి ఏనుగు వెళ్లిపోయింది. పొలానికి నీళ్లు పెట్టి వస్తానని చెప్పిన పోచయ్య చనిపోయాడన్న విషయాన్ని తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఏనుగు దాడి సంగతిని స్థానికులు అటు పోలీసులకు, ఇటు అటవీ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. అటవీ శాఖ అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తాము చెప్పే వరకు ఎవరూ పొలాలకు తోటలకు వెళ్లొద్దని బయటకు రావద్దని సూచిస్తున్నారు. సిర్పూర్ (టి) నియోజకవర్గంలో 24 గంటల వ్యవధిలోనే ఏనుగు దాడిలో ఇద్దరు రైతులు మృతి చెందడంతో ప్రజలు వణికిపోతున్నారు. భయాందోళనలకు గురవుతున్నారు. ప్రాణహిత నది దాటి వచ్చిన ఏనుగులు ప్రజలపై విరుచుకుపడుతున్నాయి. ఇది ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. అందుకే ప్రజలు బయటకు రావద్దని ఏనుగు అటవుల్లోకి పంపించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు అధికారులు. సిర్పూర్ నియోజకవర్గంలో ఏనుగుల సంచారం, ఏనుగుల దాడిలో ఇద్దరు రైతులు మృతి చెందిన విషయాన్ని మంత్రుల దృష్టికి తీసుకెళ్లానన్నారు మాజీ ఎమ్మెల్యే కోనప్ప. అటవీశాఖ మంత్రి సురేఖ, జిల్లా ఇంఛార్జి మంత్రి సీతక్కతో మాట్లాడినట్టు పేర్కొన్నారు. మంత్రులు ఇద్దరూ స్పందించాలని అటవీశాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామన్నట్టు తెలిపారు. మృతుల కుటుంబాలను కూడా ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చినట్టు వెల్లడించారు.

ఏనుగు దాడి బాధితులకు ఉద్యోగం ఇవ్వాలి: సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబు

ఏనుగు దాడిలో మరణించిన బూరేపల్లివాసి శంకర్ కుటుంబాన్ని సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబు పరామర్శించారు. వారికి ఆర్థిక సాయం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన హరీష్..."అటవీశాఖ అధికారుల సమన్వయలోపంతో ఏనుగులు సంచారం ఎక్కువైంది. కాగజ్ నగర్ అటవీ డివిజన్‌లో 2 నిండు ప్రాణాలు బలయ్యాయి. మహారాష్ట్రలో ఇస్తున్నట్టు చనిపోయిన కుటుంబాలకు 20 లక్షల రూపాయల పరిహారం ఇవ్వాలి. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కూడా అందివ్వాలి. ఏనుగును తిరిగి ఛత్తీస్‌గఢ్‌లోని అటవీ ప్రాంతాలకు పంపించే ఏర్పాట్లు చేయాలి. అటవీ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జీ మంత్రి బాధిత కుటుంబాలను పరామర్శించి భరోసా ఇవ్వాలి.

# తెలంగాణ జిల్లాల్లో భారీగా కూంబింగ్

## 20 రోజుల్లో 24 మంది మావోలు ఎన్ కౌంటర్?

హైదరాబాద్, తెలంగాణ సరిహద్దులోని ఛత్తీస్గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. 13 మంది మావోయిస్టులు మృతి చెందారు. భారీ మొత్తంలో మందుగుండు సామగ్రి నిత్యావసర సరుకులు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బీజాపూర్ జిల్లా గంగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కోర్చోలి-లేంద్ర అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారంతో బీజాపూర్ ఆఖీఉ, అఖీఖఈ, ూఖఈ, అూఃఖీం బృందాలు కూంబింగ్ చేపట్టగా ఎందురు కాల్పులు జరిగాయి. పోలీస్ బృందాలకు మావోయిస్టులకు మధ్య సుమారు ఎనిమిది గంటల పాటు ఎదురుకాల్పులు జరినట్లు సమాచారం. కాల్పుల అనంతరం పోలీసులు సెర్చ్ చేయగా ముగ్గురు మహిళలతో సహా 13 మంది మావోయిస్టుల మృతదేహాలు లభించాయి. సంఘటన స్థలం నుంచి భారీ మొత్తంలో మందుగుండు సామగ్రి, ఒక ఏకే 47, ఒఛఉ ఆయుధం, 303 బోర్ రైఫిల్, 12 బోర్ రైఫిల్స్, రాకెట్ లాంచర్లు, భారీ పరిమాణంలో ఃఉఒ షెల్స్, విప్లవ సాహిత్యం, నిత్యావసర సరుకులు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 13 మంది మావోయిస్టుల మృతదేహాలను బీజాపూర్ జిల్లా కేంద్రానికి తరలించారు. మృతదేహాలను ఇంకా గుర్తించలేదు. చనిపోయిన మావోలు ఎక్కువ మంది ఖఒఉం కంపెనీ నంబర్ 02 కి చెందిన వారేనని ప్రాథమికంగా తెలుస్తోంది. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి బస్తర్, బీజాపూర్ , గడ్చిరోలి జిల్లాలో అలజడి తీవ్రస్థాయిలో కొనసాగుతోంది. తాజా ఘటనతో గడిచిన 20 రోజుల వ్యవధిలో వేర్వేరు చోట్ల జరిగిన ఎన్ కౌంటర్లలో 24 మంది నక్సల్స్ మృతిచెందారు. గడ్చిరోలి జిల్లాలో ఇటీవల జరిగిన ఎన్ కౌంటర్లో తెలంగాణ మావోయిస్టు పార్టీకి చెందిన నలుగురు నక్సల్స్, బీజాపూర్ జిల్లా పిడియాగుట్టలో ఇద్దరు, బాజగూడ అడవుల్లో నలుగురు మావోయిస్టులు మృతిచెందారు. ఈ ఏడాది ఆరంభం నుంచి ఛత్తీస్ గఢ్ జరిగిన ఎన్కౌంటర్లలో 45 మంది నక్సల్స్ హతమయ్యారు. ఈ ఎన్ కౌంట్లకు నిరసనగా మావోయిస్టు పార్టీ ఎప్రిల్ 3న బుధవారం బీజాపూర్, సుకుమా జిల్లాల బంద్ కు పిలుపునిచ్చింది. బంద్ ను విజయవంతం చేసేందుకు మావోయిస్టులు ఏజెన్సీల్లో తిరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో.. గంగలూరు ఠాణా పరిధిలోని గంగలూరు, లేంద్ర అడవుల్లో కోబ్రా, డీఆర్జీ, బస్తర్ ఫైటర్స్, సీఆర్పీఎఫ్, ఎస్టీఎఫ్ బలగాలు మంగళవారం తెల్లవారుజాము నుంచి కూబింగ్ ప్రారంభించడంతో బారీ ఎన్ కౌంటర్ జరిగినట్లు ఐజీ సుందర్ రాజ్ వెల్లడించారు. బూటకపు ఎన్కౌంటర్ అంటూ మావోయిస్టులు బుధవారం బీజాపూర్, సుకుమా జిల్లాల్లో బంద్ పిలుపునివ్వడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. బంద్ విజయవంతం చేయడానికి మావోయిస్టులు గూడేల్లోకి వస్తే వారిని పట్టుకునేలా కూంబింగ్ ముమ్మరం చేశారు. చత్తీస్ గఢ్ వరుస ఎన్ కౌంటర్ల నేపథ్యంలో సరిహద్దు జిల్లాల్లో తెలంగాణ పోలీసులు సైతం నిఘా పెంచి సరిహద్దులో కూంబింగ్ చేపట్టారు. మావోయిస్టు పార్టీకి దండకారణ్యం సేఫ్ జోన్ అయితే.. ఎండాకాలం మొదలై, అడవంతా ఆకులు రాలుతున్న నేపథ్యంలో మావోయిస్టులకు గడ్డు పరిస్థితులు తప్పవని, గడిచిన 20 రోజుల్లో జరిగిన ఎన్ కౌంటర్లలో మావోయిస్టుల మరణాలు అధికంగా ఉండడానికి కారణమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# సాదాసీదాగా సర్వసభ్య సమావేశం




జూలపల్లి: జూలపల్లి మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి అధ్యక్షతన గురువారం రోజున మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశం సాదాసీదాగా కొనసాగింది. ఇట్టి సమావేశం కు చాలా శాఖలకు సంబంధించి గైరాజరు అయ్యారు. పాల్గొన్న శాఖలో డాక్టర్ సంపత్ రెడ్డి మాట్లాడుతూ.. వేసవిలో ఎండ తీవ్రతలు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉపాధి కూలీలకు మండల ప్రజలకు రవాణా సౌకర్యరీత్యా అత్యవసర చికిత్స అందించడానికి మండలానికి అంబులెన్స్ సౌకర్యాన్ని అందించాలని వారు కోరారు.

అలాగే పశువైద్యాధికారి డాక్టర్ అజారుద్దీన్ మాట్లాడుతూ వేసవిలో నీటి వసతి సక్రమంగా ఉండే విధంగా పశువులకు ఎండ తీవ్రత నుండి కాపాడుకునే విధంగా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే పశువులకు నీటితోటి సౌకర్యాలను కల్పించాలని వారు కోరారు. కరెంట్ ఏఈ అశోక్ మాట్లాడుతూ మండలంలో జీరో బిల్లులు రూ. 50 వేల యాభై అప్రోచ్ అయినవి అని తెలిపారు. ఇంకా కొన్నింటిని పూర్తి చేయడానికి మా సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ సువిశాల మాట్లాడుతూ ప్రతి గ్రామంలో చేతిపంపులు పనిచేసే విధంగా ప్రతి గ్రామపంచాయతీ చర్యలు తీసుకోవాలని మేజర్ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఏపీవో సదానందం మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో పాల్గొనేలా చూడాలని తెలిపారు. ఏప్రిల్ ఒకటో తారీకు నుంచి వేతనాలు రూ. 300 రూపాయలు అందేలా చూస్తున్నామని తెలిపారు ఎస్సారెస్పీ కెనాల్ పనులు చేస్తున్నారని వారు అన్నారు. అలాగే ఎంపిటిసి కత్తర్ల శ్రీనివాస్ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు కూలీలకు రూ. 12,000 రూపాయలు అందిస్తామని తెలిపారు అలాంటిదేమన్న జీవో మీకు అందిందా అని అడగగా ఏపీవో సదానందం మాకు ఇప్పటివరకు ఎలాంటి ఆదేశాలు జీవో కాపీ ఏమి ఇవ్వలేదని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ అబ్బుబాకర్, ఎంపీడీవో పద్మజ, డాక్టర్ సంపత్ రెడ్డి, కరెంట్ ఏఈ అశోక్, ఎంపీఓ కిరణ్, ఆర్డబ్ల్యూఎస్ సువిశాల, గ్రంధాలయ అధికారి మౌలి, పశువైద్యాధికారి అజారుద్దీన్, ఎంపీటీసీలు శ్రీనివాస్, గొట్టేముక్కుల రజిని, వైస్ ఎంపీపీ రమేష్ ,ఏపీవో సదానందం, వివిధ శాఖల అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కు ఎమ్మెల్యేల కొనుగోళ్లకు లింక్

హైదరాబాద్: మునుగోడు ఉపఎన్నికల హడావుడిలో ఉన్న సమయంలో హైదరాబాద్ లో నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సంప్రదింపులు వ్యక్తులను అరెస్టు చేసిన కేసులో సంచలన విషయం వెలుగు చూసింది. ఈ కేసుకు మూలం ఫోన్ ట్యాపింగేనని కస్టడీలో ఉన్న మాజీ డీసీపీ రాధాకిషన్ రావు చెప్పినట్లుగా తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు రావు గువ్వల బాలరాజు, రోహిత్ రెడ్డి, రేగా కాంతారావు, బీరం హర్షవర్ధన్ రెడ్డిల ఫోన్లు ట్యాప్ చేశారు. వారు బీజేపీ తో సంప్రదింపులు జరుపుతున్నట్లుగా తెలియగానే.. ప్రణీత్ రావు ప్రభుత్వ పెద్దలకు తెలియచేసినట్లుగా తెలుస్తోంది. ఆ తర్వాత రాధాకిషన్ రావుతో కలిసి స్పెషల్ ఆపరేషన్ కు ప్లాన్ చేశారని భావిస్తున్నారు. నందకుమార్ తో పాటు స్వామిజీని .. అప్పటి తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ కు పిలిపించారు. అంతకు ముందే ఎమ్మెల్యేలతో బీఆర్ఎస్ హైకమాండ్ ఈ అంశంపై మాట్లాడింది. బేరాల గురించి మొత్తం తెలిసిపోయిందని.. రెడ్ హ్యాండెడ్ గా పట్టుకునేందుకు సహకరించాలని సూచించినట్లుగా తెలుస్తోంది. సిట్టింగ్ ఎమ్మెల్యేలకే టిక్కెట్లు ఆఫర్ చేయడంతో వారు అంగీకరించిటన్లుగాతెలుస్తోంది. రోహిత్ రెడ్డికి తెలిసే ఆయన ఫామ్ హౌస్‌లో ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు. ట్రాప్ కెమెరాలను రాధాకిషన్ రావు అండ్ కో ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. చివరికి అనుకున్నట్లుగా ట్రాప్ చేశారు. పట్టుకున్నారు. ఈ కేసు సంచలనం అయింది. ఈ కేసులో ఎమ్మెల్యేలతో బేరాలాడి పట్టుబడిన ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. కేరళకు చెందిన తుషార్ తో పాటు బీజేపీ ముఖ్య నేత బీఎల్ సంతోష్ పేరు కూడా తెరపైకి వచ్చింది. దీంతో వీరిద్దరిని అరెస్టు చేసేందుకు తెలంగాణ పోలీసులు ప్రయత్నించారు. ఈ కేసు విచారణకు సీఎం కేసీఆర్ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ సిట్ బృందం నోటీసులు ఇవ్వడానికి ప్రత్యేక విమానాల్లో వెళ్లింది. విచారణ సందర్భంగా అధికారులు విమానాల్లో ప్రయాణించడం కామనే అయినా కేవలం నోటీసులు ఇచ్చేందుకు స్పెషల్ ఫ్లైట్ వినియోగించడం తీవ్ర దుమారం రేపుతోంది. ఇక ఆ ప్రత్యేక విమానం బీఆర్ఎస్ నేతకు చెందినదిగా గుర్తించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో ప్రత్యేక విమానంలో అధికారులు ఢిల్లీ, కేరళకు వెళ్లారు. బీఎల్ సంతోష్, తుషార్‌కు నోటీసులు ఇవ్వడానికి స్పెషల్ ఫ్లైట్ ను వీరు వినియోగించారు. ఓ కేసు విషయంలో నోటీసులు ఇచ్చేందుకు స్పెషల్ ఫ్లైట్ ఎవరి ఆదేశాల మేరకు వినియోగించారు అనే కోణంలో ప్రస్తుతం విచారణ కొనసాగుతోంది. ఈ కేసు బయటపడిన తర్వాత చాలా రోజుల పాటు ఆ నలుగురు ఎమ్మెల్యేలు కేసీఆర్ వెంటనే ఉన్నారు.

ఫామ్ హౌస్ లోనే నెల రోజుల పాటు ఉన్నారు. తర్వాత ఈ కేసును సీబీఐకి అప్పగిస్తూ.. కోర్టు నిర్ణయం తీసుకుంది. సీఎంగా ఉన్న కేసీఆర్ దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడించారని. అవి ఎలా లీక్ అయ్యాయో తేలాల్సి ఉందన్నారు. అయితే సీబీఐకి ఈ కేసును అప్పగించడంపై తెలంగాణ సర్కార్ సుప్రీంకోర్టుకు వెళ్లింది. స్టే ఆదేశాలు లేకపోయినప్పటికీ.. సీబీఐ విచారణ ప్రారంభించలేదు. ఆ పిటిషన్ పై సుప్రీంకోర్టులో విచారణ జరగాల్సి ఉంది. తర్వాత జరిగిన ఎన్నికల్లో ఈ ఎమ్మెల్యేల్లో ఒక్కరు కూడా విజయం సాధించలేదు.

# విద్యను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ అంధకారం

## – డాక్టర్ పరికపండ్ల అశోక్

హైదరాబాద్: బాలల విద్యను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు అంధకారంలో మునిగిపోతాయని ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఆందోళన వ్యక్తం చేశారు. యునిసెఫ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని తార్నాకలో రాష్ట్రంలో బాలల సమస్యలపై నిర్వహించిన స్వచ్ఛంద సంస్థల సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి అలయెన్స్ ఫర్ చైల్డ్ రైట్స్ అధినేత దరిపల్లి బాలచంద్రం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ పూర్తి కాలం పని చేసే విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. ఎం.వీ.ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆర్.వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్య విషయంలో దేశంలోని రాష్ట్రాలన్నింటిలో తెలంగాణ అట్టడుగుకు దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

సమావేశంలో యునిసెఫ్ దక్షిణ భారతదేశ కో ఆర్డినేటర్ రసూల్ అహ్మద్, తెలంగాణ కో ఆర్డినేటర్ డేవిడ్‌తో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థల నుంచి 128 మంది ప్రతినిధులు పాల్గొని సమస్యలపై చర్చించి పలు తీర్మానాలను ఆమోదించారు.

ఈ తీర్మానాలను వివిధ రాజకీయ పార్టీల దృష్టికి తీసుకెళ్లి వాటి మ్యానిఫెస్టోలో పెట్టేలా కృషి చేయనున్నట్టు బాలచంద్రం తెలిపారు.

# బయటకు వస్తేనే మనుగడ...

హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌లో మార్పును ఆ పార్టీ నేతలు కోరుకుంటున్నారు. గత పదేళ్లు వేరు. రానున్న ఐదేళ్లు వేరు. ఈ ఐదేళ్లు కష్టపడితేనే మరొకసారి అధికారంలోకి వచ్చే అవకాశముంది. తెలంగాణ ఎన్నికల ఫలితాల చరిత్రను తిరగరాసే వీలుంది. 1995 నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఒకసారి అధికారంలోకి వచ్చిన పార్టీ రెండోసారి కూడా గెలిచింది. అంటే ప్రజలు పదేళ్ల పాటు ఒక ప్రభుత్వానికి సమయం ఇస్తున్నట్లే కనపడుతుంది. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో పదేళ్లు వెయిట్ చేసే పరిస్థితి లేదంటున్నారు గులాబీ పార్టీ నేతలు. అందుకే వచ్చే ఎన్నికల్లో గులాబీ జెండా తెలంగాణలో ఎగరాలన్న ఆలోచనను కేసీఆర్ చేయాలంటున్నారు. వరసగా రెండు సార్లు గెలిచి... 1995, 1999లో తెలుగుదేశం పార్టీ అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత 2004 నుంచి 2014 వరకూ కాంగ్రెస్ పార్టీ పదేళ్ల పాటు అధికారంలో ఉంది. అలాగే రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కూడా అదే కంటిన్యూ అయింది. 2014 నుంచి 2023 వరకూ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో కొనసాగింది. ఇలా ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కూడా పదేళ్ల పాటు తాము పవర్ లో ఉంటామని భావిస్తుంది. దానిని తిప్పికొట్టాలంటే అది కేసీఆర్ చేతిలోనే ఉందంటున్నారు. అందుకు రెండు విషయాల్లో కేసీఆర్ సత్వరం చర్యలు తీసుకోవాలని పార్టీ నేతలతో పాటు క్యాడర్ కూడా కోరుతున్నారుపేరు మార్చుకుంటే... ఒకటి పార్టీ పేరు మార్పు దెబ్బతీసిందన్న ఆందోళన అందరి నేతల్లో వ్యక్తమవుతుంది. టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్ గా మార్చడంతోనే మొన్నటి ఎన్నికల్లో ఓటమి చవి చూశామన్నది ఎక్కువ నేతల అభిప్రాయం. తమ మనసులో మాటను పార్లమెంటు నియోజకవర్గాల సన్నాహక సమావేశాల్లోనూ కొందరు నేరుగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎదుట లేవనెత్తారు. అయితే అందుకు కేసీఆర్ అంగీకరించాల్సి ఉంది. ఒకసారి పేరు మార్చి మళ్లీ వెనక్కు పోవడం ఎందుకన్న ఆలోచనలో కేసీఆర్ ఉన్నట్లు సమాచారం. బీఆర్ఎస్ పేరు మీదనే మరొకసారి గెలిపించి చూపిద్దామని ఆయన తన సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలిసింది. కానీ ఎక్కువ మంది నేతలు మాత్రం మళ్లీ టీఆర్ఎస్ గా మార్పు చేయాలన్న సౌండ్ మాత్రం ఎక్కువగానే వినిపిస్తుంది. . అలాగే కేసీఆర్ ఇక ఫాం హౌస్ కే పరిమితమయితే కుదరదంటున్నారు. జిల్లాల పర్యటనలు చేపడితేనే నేతల వలసలు ఆగుతాయని చెబుతున్నారు. మొన్నటి నల్లగొండ జిల్లా తరహాలోనే ప్రతి జిల్లాలో ఏదో ఒక సమస్యను తీసుకుని పర్యటిస్తే అక్కడి నేతలు మళ్లీ యాక్టివ్ అవుతారని, క్యాడర్ లో కూడా జోష్ పెరుగుతుందని సీనియర్ నేతలు చెబుతున్నారు. గతంలో మాదిరి ఇప్పుడు ప్రజలు లేరని, కేసీఆర్ క్షేత్రస్థాయిలో వచ్చి పోరాటం చేయాలని క్యాడర్ కోరుకుంటుంది. అప్పుడే పార్టీ బలోపేతమవుతుందని, కేవలం ఎన్నికల సమయంలో వస్తే ప్రజలు నమ్మే అవకాశం లేదని అంటున్నారు. అలాగే గ్రామస్థాయి నుంచి నియోజకవర్గాల స్థాయిలో కూడా నాయకత్వం మారిస్తే మేలన్న సూచనలు కూడా గులాబీ బాస్ కు అందినట్లు చెబుతున్నారు. మరి కేసీఆర్ రెడీ అవుతారా? జనంలో తిరిగేందుకు సిద్ధపడతారా? అన్న దానిపైనే ఆ పార్టీ భవిష?యత్ ఆధారపడి ఉందంటున్నారు.

# ఎస్బీ ఆర్గానిక్ పరిశ్రమ వద్ద ఉద్రిక్తత

మెదక్: సంగారెడ్డి జిల్లా చందాపూర్‌లోని ఎస్బీ ఆర్గానిక్స్ పరిశ్రమలో ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. పరిశ్రమలోకి వెళ్లేందుకు కార్మికులు ఉదయం నుంచి ప్రయత్నిస్తూనే ఉన్నారు. చివరకు పోలీసులు భారీగా చేరుకొని కార్మికులను నిలువరించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది. పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు లాఠీ ఛార్జ్ చేశారు. పరిశ్రమ వద్ద జరుగుతున్న గొడవ విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు అక్కడకు వెళ్లారు. ఆయన వద్దకు కార్మికులు వచ్చి తమ సమస్యలు చెప్పుకున్నారు.

లోపలికి వెళ్లేందుకు అనుమతి ఇవ్వడం లేదని చెప్పారు. పరిస్థితి చేయిదాటిపోతుందని గ్రహించిన పోలీసులు హరీష్‌ను అక్కడి నుంచిపంపేశారు. కార్మికులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని హరీష్ ఖండించారు. " కార్మికుల కుటుంబ సభ్యులపై దురుసుగా ప్రవర్తించడం, పోలీసులు లాఠీ చార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. దుఃఖంలో ఉన్నావారికి అండగా నిలబడి ఆదుకోవాలి తప్ప ఇలా వేధించడం సరికాదు. తెలంగాణకు చెందిన బాధితులకు బీఆర్ఎస్ తరఫున మేం సాయం అందిస్తాం. భవిష్యత్తులో ఇలాంటి విషాదాలు జరగకుండా, రియాక్టర్లు పేలకుండా గట్టి భద్రతా చర్యలు తీసుకోవాలి." అని అన్నారు. అంతకు ముందు ఎస్బీ ఆర్గానిక్స్ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో గాయపడిన బాధితులను ఎంఎన్ఆర్ ఆస్పత్రిలో మాజీ మంత్రి హరీష్ రావు పరామర్శించారు. బాధితులకు భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడిన హరీష్‌రావు ప్రభుత్వంపై విమర్శలు చేశారు." మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను ఆదుకోవడంలో ప్రభుత్వం, కంపెనీ యాజమాన్యం ఘోరంగా విఫలమయ్యాయి. సంగారెడ్డి జిల్లాలో తరచూ రియాక్టర్లు పేలుతున్నాయి. చాలామంది చనిపోతున్నారు.

అయినా ప్రభుత్వ పట్టించుకోవడం లేదు. అధికారులు ఏడాదికొకసారి రియాక్టర్లను తనిఖీ చేయకపోవడం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. క్షతగాత్రులు ఏఏ ఆస్పత్రుల్లో ఉన్నారో స్పష్టం లేదు. ఎంతమంది చనిపోయారో, ఎంతమంది గాయపడ్డారో కూడా స్పష్టత లేదు. బాధితుల బాగోగులు ఎవరు చూస్తున్నారో కూడా తెలియడం లేదు. మంత్రులొచ్చి లాంఛనంగా పరామర్శించడం కాదు, చిత్తశుద్ధితో ఆదుకోవాలి. " అని డిమాండ్ చేశారు. మృతులకు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలన్న హరీష్... కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. " ప్రమాదానికి బాధ్యులైన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి. మృతుల కుటుంబాలకు 50 లక్షల నష్టపరిహారం, గాయపడిన వారికి 25 లక్షలు పరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. వైద్య ఖర్చులను ప్రభుత్వం, కంపెనీ భరించాలి. మృతదేహాలను స్వగ్రామానికి పంపడానికి అంబులెన్స్‌లను సమకూర్చి సాయం చేయాలి. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి.ఆర్గానిక్ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో మరో వ్యక్తి మృతి చెందినట్టు తేలింది. ఆయన మృతదేహం ఈ ఉదయం లభించింది. దీంతో మృతుల సంఖ్య ఆరుకు చేరింది. ఇప్పటికే పరిశ్రమ డైరెక్టర్ సహా నలుగురు మృతదేహాలు లభించాయి. ఇప్పుడు మరో కార్మికుడు డెడ్‌బాడీని గుర్తించారు. ఇప్పుడు లభించిన కార్మికుడు హత్నూరు మండలం కొన్యాలకు చెందిన వడ్డె రమేష్‌గా గుర్తించారు. బుధవారం ఆయిల్ బాయిలర్‌లో మంటలు చెలరేగి పేలుడు జరిగింది. ఈ దుర్ఘటనలో పరిశ్రమ డైరెక్టర్ రవిశర్మ, దయానంద్, సుబ్రహ్మణ్యం, సురేష్ పాల్, చాకలి విష్ణు, రమేష్ చనిపోయారు. ఈ ప్రమాదంలో గాయపడిన 15 మందిని వివిధ ప్రభుత్వాసుపత్రుల్లో చికిత్స అందిస్తున్నారు.

# ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు వేసేలా చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

జయశంకర్ భూపాలపల్లి: పోలింగ్ కేంద్రంలో ఓటరు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకునేట్లు చూడాల్సిన బాధ్యత ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని మాంటిసోరి ఉన్నత పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పార్లమెంటు ఎన్నికలు నిర్వహణలో పిఓ, ఎపిఓ విధులు నిర్వహించు సిబ్బందికి నిర్వహిస్తున్న ఒకరోజు శిక్షణ తరగతులను పరిశీలించి ఎన్నికలు నిర్వహణలో అవలంబించాల్సిన విధివిధానాలు, పోస్టల్ బ్యాలెట్ వినియోగం తదితర అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై పిఓ, ఏపీవోలు పూర్తిస్థాయిలో అవగాహన కలగి ఉండాలని అన్నారు. పోలింగ్ ప్రక్రియ నిర్వహణలో భారత ఎన్నికల సంగ నిబంధనలు ప్రకారం ఎలాంటి ఉల్లంఘనలు లేకుండా ఖచ్చితంగా మార్గదర్శకాలను పాటించాలన్నారు. ఈవిఎం, వివిపాట్ వినియోగంపై పిఓలు, ఎపివోలు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని, నిర్లక్ష్యం వల్ల ఏ చిన్న పొరపాటు జరిగినా ఎన్నికల సంగం నిబంధనలు మేరకు తీవ్రమైన చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. శిక్షణ తరగతులను తేలికగా తీసుకోవద్దని ఒకవేళ ఇంతకుముందు ఎన్నికల్లో పనిచేసిన అనుభవం ఉన్నప్పటికీ ఎన్నికల కమిషన్ నుండి ఎప్పటి కపుడు వస్తున్న నూతన నియమాలను తెలుసుకోవడానికి ఈ శిక్షణా కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. ఎన్నికల నిబంధనలు విధి, విధానాలు సమయానుగుణంగా మారుతుంటాయని, కాబట్టి తాజాగా చట్టానికి సంబంధించిన నియమాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియలో ఈవిఎం, వివిపాట్ వినియోగం, సీల్ వేయటం, ప్రత్యేక ట్యాగ్, పోలింగ్ కేంద్రంలో ఉపయోగించే అన్ని రకాల స్టాట్యూటరీ, నాన్ స్టాట్యూటరీ ఫారాల గురించి క్షుణ్ణంగా తెలుసు కోవాలని ఆయన పేర్కొన్నారు. పోలింగ్ ప్రారంభానికి ముందు ఏజెంట్లకు పోలింగ్ నియమాలపై వివరించాలని, పోలింగ్ ప్రారంభించడానికి 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ నిర్వహించు విధానంపై వివరించాలన్నారు. మాక్ పోలింగ్ లో 50 కి తక్కువ కాకుండా ఓట్లు వేయాలని, వేసిన ఓట్లు వివిపాట్ లోని స్లిప్పులతో సరిచూసిన తదుపరి ఈవీఎం యంత్రాన్ని క్లియర్ చేసి అనంతరం నిర్దేశిత సమయంలోనే పోలింగ్ ప్రక్రియ ప్రారంభించాలని సూచించారు. బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వి.వి.ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడంపై అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై పిఓలు, ఎపిఓలు అవగాహన కొరకు హ్యాండ్ బుక్ (కరదీపిక) అందచేస్తున్నామని క్షుణ్ణంగా ప్రతి అంశాన్ని చదవాలని పేర్కొన్నారు. బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్



ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం -7 లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని పోలింగ్ స్టేషన్ బయట ఏర్పాటు చేయాలన్నారు.

ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే పిఓ, ఓపిఓలకు ఓటు హక్కు వినియోగానికి ఫారం-12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ జారీ చేస్తున్నామని, ఫారం 12 తో పాటు సిబ్బంది ఓటు హక్కు కలిగివున్న పార్లమెంట్ శాసనసభ నియోజకవర్గం, పోలింగ్ కేంద్రం, ఓటరు జాబితాలోని క్రమసంఖ్యను ఎలాంటి తప్పులు లేకుండా పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు ఉన్న ప్రాతంలో ఓటు హక్కు న వినియోగించడానికి ప్రత్యేక సెలవు మంజూరు చేస్తామని, అలాకాకుండా పనిచేస్తున్న ప్రాంతంలో ఓటు హక్కు వినియోగించు కోవడానికి మరొక అవకాశం ఉందని, ఫారం 12 లో పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి ఇచ్చిన ఆప్షన్ ప్రకారం ఓటు హక్కు వినియోగానికి అవకాశం కల్పిస్తామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల సంగం, జిల్లా ఎన్నికల అధికారి పర్యవేక్షణ చేస్తారని ఆయన తెలిపారు. గత ఎన్నికల్లో జరిగిన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి పొరపాట్లు రాకుండా ఎన్నికల నిర్వహణ నూరు శాతం విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పోలింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించారు.

ఈ రోజు 560 మంది శిక్షణా కార్యక్రమానికి హాజరు కావాల్సి ఉండగా 22 మంది గైర్హాజరయ్యారని వారందరికి షో కాజ్ నోటీస్ జారీ చేయాలని తెలిపారు. ఈ రోజు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన సిబ్బంది 6వ తేదీన నిర్వహించే శిక్షణకు తప్పక హాజరు కావాలని, 6వ తేదీన నిర్వహించు శిక్షణకు గైర్హాజరైన సిబ్బందిపై ఎన్నికల సంగం నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సిబ్బంది మేనేజ్మెంట్ నోడల్ అధికారులు శామ్యూల్, అవినాష్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి నారాయణరావు, బిసి సంక్షేమ అధికారి శైలజ, ఆర్డిఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులోకి సమ్మర్ ట్రైన్స్

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో మరికొన్ని రోజుల్లో స్కూళ్లకు వేసవి సెలవులుమొదలుకానున్నాయి. వేసవి సెలవుల్లో ఊళ్లకు వెళ్లేంటారు. సాధారణంగా వేసవిలో రైళ్ల రద్దీ ఎక్కువగా ఉంటుంది. సమ్మర్ సీజన్ రద్దీ దృష్టిలో పెట్టుకుని దక్షిణ మధ్య రైల్వే స్పెషన్ రైళ్లు నడుపుతున్నట్లు ప్రకటించింది.

రానున్న రెండు నెలలో పాటు ఈ స్పెషల్ రైళ్లు నడపనున్నట్లు అధికారులు ప్రకటించారు.

సమ్మర్ స్పెషల్ ట్రైన్స్ వివరాలు

రైలు నెం. 07030, సికింద్రాబాద్ -అగర్తలా, ప్రతీ సోమవారం... ఏప్రిల్ 1 నుంచి జూన్ 24 వరకు

రైలు నెం. 07029, అగర్తలా- సికింద్రాబాద్, ప్రతీ శుక్రవారం... ఏప్రిల్ 5 నుంచి జూన్ 28 వరకు

రైలు నెం. 07046, సికింద్రాబాద్ నుంచి దిబ్రుగఢ్‌కు, ప్రతీ సోమవారం... ఏప్రిల్ 1 నుంచి మే 13 వరకు

రైలు నెం. 07047, దిబ్రుగఢ్ నుంచి సికింద్రాబాద్‌కు ప్రతీ గురువారం...ఏప్రిల్ 4 నుంచి మే 16 వరకు

రైలు నెం. 07637, తిరుపతి నుంచి సాయినగర్ షిరిడీకి, ప్రతీ ఆదివారం....ఏప్రిల్ 7 నుంచి జూన్ 30 వరకు

రైలు నెం. 07638, సాయినగర్ షిరిడీ నుంచి తిరుపతికి. ప్రతీ సోమవారం...ఏప్రిల్ 8 నుంచి జులై 1 వరకు

రైలు నెం. 02575, హైదరాబాద్ నుంచి గోరఖ్‌పూర్‌కి, ప్రతీ శుక్రవారం... ఏప్రిల్ 5 నుంచి జూన్ 28 వరకు

రైలు నెం. 02576, గోరఖ్‌పూర్ నుంచి హైదరాబాద్‌కు, ప్రతీ ఆదివారం... ఏప్రిల్ 7 నుంచి జూన్ 30 వరకు

రైలు నెం. 07007, సికింద్రాబాద్ నుంచి రక్సౌల్‌కు, ప్రతీ బుధవారం...ఏప్రిల్ 3 నుంచి జూన్ 26 వరకు

రైలు నెం. 07008 రక్సౌల్ నుంచి సికింద్రాబాద్‌కు, ప్రతీ శుక్రవారం... ఏప్రిల్ 5 నుంచి జూన్ 28 వరకు

రైలు నెం. 07051, హైదరాబాద్ నుంచి రక్సౌల్‌కు, ప్రతీ శనివారం... ఏప్రిల్ 6 నుంచి జూన్ 29 వరకు

రైలు నెం. 07052, రక్సౌల్ నుంచి హైదరాబాద్‌కు, ప్రతీ మంగళవారం... ఏప్రిల్ 9 నుంచి జులై 2 వరకు

రైలు నెం. 07419, సికింద్రాబాద్ నుంచి దానాపూర్‌కు, ప్రతీ శనివారం...ఏప్రిల్ 6 నుంచి జూన్ 29 వరకు

రైలు నెం. 07420 దానాపూర్ నుంచి సికింద్రాబాద్‌కు, ప్రతీ సోమవారం... ఏప్రిల్ 8 నుంచి జులై 1 వరకు

రైలు నెం.07115, హైదరాబాద్ నుంచి జైపూర్‌కు, ప్రతీ శుక్రవారం.... ఏప్రిల్ 5 నుంచి జూన్ 28 వరకు

రైలు నెం. 07116, జైపూర్ నుంచి హైదరాబాద్‌కు, ప్రతీ ఆదివారం... ఏప్రిల్ 7 నుంచి జూన్ 30 వరకు

రైలు నెం. 01438, తిరుపతి నుంచి షోలాపూర్, ప్రతీ శుక్రవారం... ఏప్రిల్ 5 నుంచి జూన్ 28 వరకు

రైలు నెం. 01437, షోలాపూర్ నుంచి తిరుపతికి, ప్రతీ గురువారం... ఏప్రిల్ 4 నుంచి జూన్ 27 వరకు

రైలు నెం.07191, కాచిగూడ నుంచి మధురై వరకు-ప్రతీ సోమవారం...ఏప్రిల్ 8 నుంచి జూన్ 24 వరకు

రైలు నెం.07192, మధురై నుంచి కాచిగూడ వరకు-ప్రతీ బుధవారం...ఏప్రిల్ 10 నుంచి జూన్ 26 వరకు

రైలు నెం.07435, కాచిగూడ -నాగర్‌కోయిల్, ప్రతీ శుక్రవారం... ఏప్రిల్ 5 నుంచి జూన్ 28 వరకు

రైలు నెం.07436, నాగర్ కోయిల్- కాచిగూడ, ప్రతీ ఆదివారం...ఏప్రిల్ 7 నుంచి జూన్ 30 వరకు

రైలు నెం.07189, ఊ.ూ నాందేడ్ – ఈరోడ్, ప్రతీ శుక్రవారం... ఏప్రిల్ 5 నుంచి జూన్ 28 వరకు

రైలు నెం.07190, ఈరోడ్ – ఊ.ూ నాందేడ్, ప్రతీ ఆదివారం...ఏప్రిల్ 7 నుంచి జూన్ 30 వరకు

రైలు నెం.07651, జల్నా-ఛప్రా, ప్రతీ బుధవారం...ఏప్రిల్ 03 నుంచి జూన్ 26 వరకు

రైలు నెం.07652, ఛప్రా-జల్నా, ప్రతీ శుక్రవారం... ఏప్రిల్ 5 నుంచి జూన్ 28 వరకు

# పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనలపై పోలింగ్ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి




### -సహాయ రిటర్నింగ్ అధికారి, మంథని ఆర్డీవో వి హనుమా నాయక్

### -పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమం

మంథని: పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనలపై పోలింగ్ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం మంథని శాసనసభ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి వి. హనుమా నాయక్ అన్నారు.

గురువారం రామగిరి లోని మంథని జే.ఎన్.టి.యు.హెచ్ యూనివర్సిటి కళాశాల లో మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో గల పోలింగ్ మరియు సహాయ పోలింగ్ అధికారులకు సహాయ రిటర్నింగ్ అధికారి వి. హనుమా నాయక్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ రిటర్నింగ్ అధికారి వి. హనుమా నాయక్

మాట్లాడుతూ, మే13న జరిగే పోలింగ్ ను విజయవంతం చేసేందుకు పోలింగ్ అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనలు, మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గతంలో అనేక మార్లు పోలింగ్ విధులు నిర్వహించినప్పటికీ ప్రతి ఎన్నిక ప్రత్యేకంగా ఉంటుందని, కొత్త నిబంధనలు వస్తుంటాయని, అధికారులు ఎవరూ నిర్లక్ష్యం వహించకుండా పోలింగ్ నిర్వహణ పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు.పోలింగ్ అధికారులు ఉదయం మాక్ పోలింగ్ నిర్వహించాలని, మాక్ పోలింగ్ ముగిసిన తర్వాత వివిప్యాట్ లో స్లిప్పులను తొలగించాలని, సి.ఆర్.సి తప్పినిసరిగ్గా చేయాలని, పోలింగ్ ముగిసిన తర్వాత కంట్రోల్ యూనిట్లో తప్పనిసరిగా క్లోజ్ బటన్ నొక్కాలని తెలిపారు.పోలింగ్ రోజు ప్రతి రెండు గంటలకు పోలింగ్ కేంద్రంలో నమోదవుతున్న పోలింగ్ శాతం వివరాలను సెక్టార్ అధికారులకు అందజేయాలని, పోలింగ్ ముగిసే సమయంలో సంబంధిత నిబంధనలను పాటిస్తూ అవసరమైన రిపోర్టులు అందజేయాలని పేర్కొన్నారు. పోలింగ్ సమయంలో ఇబ్బందులు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటర్ గుర్తింపు కార్డు పరిశీలించి, ఓటరు జాబితాలో ఉన్న అతని వివరాలు చూసుకుని, రిజిస్టర్ లో పేరు నమోదు చేయాలన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో తహశీల్దార్లు ఎం.డి. ఆరీఫోద్దిన్, ఎ. నాగరాజు, బి.రాంచందర్, డి. రాజయ్య, మాస్టర్ ట్రైనర్లు, పోలింగ్, సహాయ పోలింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, ఎలక్షన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో నేడు, రేపు వడగాలులు..

**ఉదయం 11 తర్వాత బయటకెళ్లొద్దని వార్నింగ్:**

తెలంగాణలో వేసవి ఉష్ణోగ్రతలు ఠారెత్తిస్తున్నాయి. రాష్ట్రం మొత్తం నిప్పుల కొలిమిలా మారింది. వారం రోజుల నుంచి 40 నుంచి 43 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతూనే ఉన్నాయి. గురువారం సైతం కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు దాదాపు 44 డిగ్రీలకు సమీపించాయి. ఉదయం 9 గంటలకే 41 డిగ్రీలు దాటేస్తోంది. గంట గంటకు ఉష్ణోగ్రతలు పెరుగుతూ ఉన్నాయి. దీంతో చిన్నారులు, వృద్ధులు బయటకెళ్లొదని నిపుణులు సూచిస్తున్నారు. వడదెబ్బకు ఓ నాలుగేళ్ల బాలుడు చనిపోయాడు.రాష్ట్రంలో వేసవి ఉష్ణోగ్రతలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. గురువారం వడగాలలకు నాలుగేళ్ల చిన్నారి ప్రాణాలు కోల్పోయాడు. గురువారం తెలంగాణవ్యాప్తంగా 20 ప్రాంతాల్లో 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదుకాగా.. ఇందులో 14 ప్రాంతాల్లో 43 డిగ్రీల సెల్సియస్ దాటేయడం ఎండల తీవ్రతకు అద్దంపడుతోంది. నల్గొండ జిల్లా ఇబ్రహీంపేటలో అత్యధికంగా 43.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత ఈ ఏడాదే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇక, మరో రెండు రోజుల పాటు తీవ్రత ఎక్కువ ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది, శుక్ర, శనివారాల్లో రాష్ట్రంలో వడగాలులు వీస్తాయని హెచ్చరించింది.అంతేకాదు, రాత్రిపూట ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా రెండు డిగ్రీలు అధికంగా నమోదవుతాయని పేర్కొంది. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు తీవ్రత అధికంగా ఉంటుందని.. ఈ సమయంలో వృద్ధులు, పిల్లలు బయటకు రావద్దని వాతావరణ నిపుణులు సూచించారు. గురువారం నల్గొండ జిల్లాలోని పలు ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆ జిల్లాలోని ఇబ్రహీంపేటలో 43.5 డిగ్రీలు, కనగల్‌లో 43.4 డిగ్రీలు, బుగ్గబావిగూడ 43.2, నాంపల్లి, నిడమనూరు, కట్టంగూరులో 43 డిగ్రీలు, టిక్యా తండాలో 42.9 డిగ్రీలు, డిండి (గుండ్లపల్లి)లో 42.8 డిగ్రీలో ఉష్ణోగ్రతలు నమోదయినట్టు అధికారులు తెలిపారు.

ఆ తర్వాత గద్వాల జిల్లా వడ్డేపల్లి, ధరూర్, ద్యాగదొడ్డి, తిమ్మనదొడ్డి, కుమురం భీం జిల్లా ఆసిఫాబాద్, వంకులం, ఆదిలాబాద్ జిల్లా అర్లి(టి), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం , పినపాక మండలం బయ్యారంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.



# 'మంజుమ్మల్ బాయ్స్' ఎక్స్ ట్రార్డినరీ ఫిల్మ్



'మంజుమ్మల్ బాయ్స్' ఎక్స్ ట్రార్డినరీ ఫిల్మ్. తెలుగులో కూడా బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అవుతుంది: గ్రాండ్ ప్రీరిలీజ్ ఈవెంట్ లో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాత నవీన్ యెర్నేని

'మంజుమ్మల్ బాయ్స్'ను తెలుగు ప్రేక్షకులు కూడా గొప్పగా ఆదరిస్తారనే నమ్మకం వుంది. అందరూ థియేటర్స్ లో చూడండి. తప్పకుండా ఎంజాయ్ చేస్తారు: 'మంజుమ్మల్ బాయ్స్' టీం

సౌబిన్ షాహిర్, గణపతి, ఖలీద్ రెహమాన్, శ్రీనాథ్ భాసి ప్రధాన పాత్రలలో చిదంబరం ఎస్ పొదువల్ దర్శకత్వం వహించిన మలయాళ సర్వైవల్ థ్రిల్లర్ 'మంజుమ్మల్ బాయ్స్' ఇండస్ట్రీ హిట్ అయ్యింది. మలయాళంలోనే 200 కోట్లకు పైగా గ్రాస్‌తో ఈ సంవత్సరం ఇండియాలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాలలో ఒకటిగా నిలిచింది. పరవ ఫిలింస్ పతాకంపై బాబు షాహిర్, సౌబిన్ షాహిర్, షాన్ ఆంటోని నిర్మించిన ఈ చిత్రం తమిళంలో కూడా మంచి విజయం సాధించింది. పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ తెలుగు ప్రేక్షకులకు ముందు ఈ సర్వైవల్ థ్రిల్లర్‌ను తీసుకువస్తోంది. తెలుగు వెర్షన్‌ను నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి సమర్పిస్తున్నారు. ఏప్రిల్ 6న తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ ని నిర్వహించారు. నిర్మాతలు వివేక్ కూచిభొట్ల , శశిధర్ రెడ్డి, నవీన్ యెర్నేని, నిరంజన్ రెడ్డితో పాటు చిత్ర యూనిట్ సభ్యులంతా పాల్గొన్న ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది.

ప్రీరిలీజ్ ఈవెంట్ లో నిర్మాత వివేక్ కూచిభొట్ల మాట్లాడుతూ.. ట్రెమండస్ సక్సెస్ ని అందుకున్న 'మంజుమ్మల్ బాయ్స్' టీంకి అభినందనలు. తెలుగు రిలీజ్ కి ఆల్ ది బెస్ట్. మైత్రీ శశి గారు ఈ సినిమా రైట్స్ తీసుకున్నామని చెప్పారు. సినిమా గురించి చాలా గొప్పగా వింటున్నాని చెప్పాను. ఈ మధ్య మలయాళం చిన్న సినిమాలు మంచి విజయాలు సాధిస్తున్నాయి. ఎక్కడికి వెళ్ళిన ప్రేమలు, 'మంజుమ్మల్ బాయ్స్' చూశారా అని అడుగుతున్నారు. తెలుగులో కూడా ఇంకా మంచి సినిమాలు వస్తాయి. ఈ సినిమాలని ఆదరిస్తే అటువంటు ధైర్యం మనకీ వస్తుంది. టీం అందరికీ మరోసారి ఆల్ ది బెస్ట్" తెలిపారు.

యాక్టర్ శ్రీనాథ్ భాసి మాట్లాడుతూ.. మీ అందరి ఆదరణకు ధన్యవాదాలు. పాటలు, ట్రైలర్ అన్నీ అద్భుతంగా వున్నాయి. తెలుగు వెర్షన్ చూడటానికి మేము ఆసక్తిగా ఎదురుచుస్తున్నాం" అన్నారు.

యాక్టర్ అరుణ్ కురియన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ వేడుకని ఇంత ఘనంగా నిర్వహించిన మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలకు ధన్యవాదాలు. తప్పకుండా అందరూ సినిమా చూసి మమ్మల్ని సపోర్ట్ చేయాలి" అని కోరారు

విష్ణు రవి మాట్లాడుతూ.. ఈ సినిమాలో భాగం కావడం ఆనందంగా వుంది. మీరు కూడా ఈ సినిమాని ఎంజాయ్ చేస్తారని కోరుకుంటున్నాను. అందరూ థియేటర్స్ లోనే చూడండి, మైత్రీ మూవీ మేకర్స్ కి ధన్యవాదాలు' తెలిపారు

నిర్మాత శశిధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సినిమా రైట్స్ కొనుగోలు చేయడానికి హెల్ప్ చేసిన షాన్, అనుప్ లాల్ కి ధన్యవాదాలు. మొదటి రోజు ఈ సినిమా చూసిన వెంటనే సినిమాని తెలుగులో విడుదల చేయాలని నిర్ణయించుకున్నాం. రవి గారు నవీన్ గారు ఈ సినిమాని ఇక్కడ గ్రాండ్ గా ప్రమోట్ చేయాలని నిర్ణయించారు. ఇది బ్లాక్ బస్టర్ అని ముందే అనుకున్నాం. ఈ సినిమాకి లాంగ్వేజ్ బారియర్ లేదు. ఇది పదిమంది బాల్య స్నేహితులకు సంబధించిన కథ. ఇలాంటి స్నేహితులు జీవితంలో వుండాలని ఎవరైనా కోరుకుంటారు. నా జీవితంలో రవి కూడా లాంటి గొప్ప స్నేహితుడు. నిరాశలో వున్న కాలంలో ఎంతో స్ఫూర్తిని ఇచ్చారు. ఈ రకంగా ఈ సినిమా నా మనుసుకి చాలా దగ్గరరైయింది. ఏప్రిల్ 6న తెలుగులో సినిమా విడుదలౌతుంది. ఏప్రిల్ 5న ప్రిమియర్స్ కూడా వేస్తున్నాం. మలయాళం సినిమా పెయిడ్ ప్రిమియర్స్ వేయడం ఇదే తొలిసారి. ఇది బిగ్ ఎచీవ్మెంట్. ఇది డబ్బింగ్ సినిమాల కాకుండా స్ట్రయిట్ సినిమాలనే దాదాపు 300 వందల స్క్రీన్స్ లో గ్రాండ్ గా విడుదల చేస్తున్నాం. ఈ సినిమా కోసం మాతో కలసి పని చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఇది చాలా పెద్ద సినిమా. అందుకే ఎక్కడా రాజీపడకుండా మైత్రీ సొంత సినిమాలానే చేశాం. అందరికీ ధన్యవాదాలు" తెలిపారు

నిర్మాత నవీన్ యెర్నేని మాట్లాడుతూ.. ఈ సినిమాని యుఎస్ లో చూశాను. ఎక్స్ ట్రార్డినరీ ఫిలిం. ఈ మధ్య కాలంలో చూసిన బెస్ట్ ఫిలిం. సినిమా యూనిట్ అందరికీ అభినందనలు. ఈ సినిమా ఇప్పటికే 200 కోట్లకు పైగా కలెక్ట్ చేసి బిగ్ హిట్ అయ్యింది. తెలుగు లో కూడా పెద్ద విజయాన్ని సాధిస్తుంది. తెలుగు ప్రేక్షకులందరు ఇష్టపడతారు. విజువల్స్, మ్యూజిక్ ఎక్స్ ట్రార్డినరీ. ఏప్రిల్ 6న సినిమా రిలీజ్ చేస్తున్నాం. తప్పకుండా థియేటర్స్ కి వచ్చి చూడండి. ప్రతి ఒక్కరూ ఎంజాయ్ చేస్తారు' అన్నారు. నిర్మాత నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. 'మంజుమ్మల్ బాయ్స్' టీంకు అభినందనలు. తెలుగు వెర్షన్ ని విడుదల చేయడానికి అవకాశం ఇచ్చిన షాన్ కు ధన్యవాదాలు. ఏప్రిల్ 6న సినిమా విడుదలౌతుంది. 5న స్పెషల్ ప్రిమియర్స్ వేస్తున్నాము. మలయాళంలానే తెలుగులో కూడా సినిమా పెద్ద విజయం సాధిస్తుందని భావిస్తున్నాం. దర్శకుడు చిదంబరం మాట్లాడుతూ.. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలకు ధన్యవాదాలు. మాకు ఇంత గొప్పగా స్వాగతం పలికిన అందరికీ ధన్యవాదాలు. అందరూ ఏప్రిల్ 6న థియేటర్స్ కి వచ్చి 'మంజుమ్మల్ బాయ్స్' నమి చూడండి. మీ స్పందన కోసం ఎదురుచూస్తున్నాం" అన్నారు.


# 'ఫ్యామిలీ స్టార్' రివ్యూ: సమ్మర్ కి మంచి ఫ్యామిలీ ట్రీట్

హీరో విజయ్ దేవరకొండ, డైరెక్టర్ పరశురాం లది సూపర్ హిట్ కాంబినేషన్. వీరి కాంబో లో వచ్చిన 'గీత గోవిందం' సూపర్ సక్సెస్ తో దాదాపు వందకోట్లపైగా వసుళ్ళూ సాధించింది.

ఇలాంటి సక్సెస్ ఫుల్ కాంబో ఇప్పుడు 'ఫ్యామిలీ స్టార్' కోసం మరోసారి జతకట్టింది. మంచి ఫ్యామిలీ సినిమాలని అందిస్తారనే పేరున్న దిల్ రాజు నిర్మాత కావడం ఇంకాస్త ఆసక్తిని పెంచింది. ప్రచార చిత్రాలు సినిమాపై క్యురియాసిటీ పెంచాయి. సమ్మర్ లో 'ఫ్యామిలీ స్టార్' పర్ఫెక్ట్ ట్రీట్ ని చిత్ర బృందం నమ్మకంగా చెప్పింది. మరి వారి నమ్మకం నిజమైయిందా? ఫ్యామిలీ స్టార్ ఆడియన్స్ ని ఎలా అలరించాడు? ఇంతకీ కథ ఏమిటి? తెలుసుకోవాలంటే రివ్యూలోకి వెళ్ళాల్సిందే.

కథ : గోవర్ధన్ (విజయ్ దేవరకొండ)ది మధ్యతరగతి ఉమ్మడి కుటుంబం. ఇద్దరు అన్నయ్యలు, వాళ్ల పిల్లలు, నాన్నమ్మ.. ఇలా అందరి భాద్యత తనదే. తను ఓ కన్స్ట్రక్షన్ కంపెనీలో ప్రాజెక్ట్ మ్యానేజర్. తన జీతంతోనే ఇల్లు గడుస్తుంది. ప్రతి పైసా జాగ్రత్త ఖర్చుపెడతాడు. గోవర్ధన్ పెంట్ హౌస్‌లోకి ఇందు (మృణాల్ ఠాకూర్) అద్దెకు వస్తుంది. తను మెల్లగా ఆ కుటుంబంతో కలిసిపోతుంది. గోవర్ధన్ ని ఇష్టపడుతుంది. గోవర్ధన్ కూడా తన మనసులో మాట చెప్పే సమయంలో ఇందు గురించి ఓ నిజం తెలుస్తుంది. ఏమిటా నిజం? అసలు ఇందు ఎవరు? గోవర్ధన్ ఇంటికి ఎందుకు వచ్చింది ? ఇందు గురించి నిజం తెలుసున్న గోవర్ధన్ ఎలాంటి నిర్ణయం తీసుకున్నాడు ? ఇదంతా తెరపై చూడాలి

విశ్లేషణ : కుటుంబాన్ని భారంలా కాకుండా భాద్యతగా చూస్తూ ఆత్మాభిమానంతో బ్రతికే ఓ మధ్యతరగతి కుర్రాడి కథ ఇది. ఉమ్మడి కుటుంబాలే కాదు ఉమ్మడి కుటుంబాల గురించి వచ్చే సినిమా కథలు కూడా తగ్గిపోతున్నాయి. ఇలాంటి సందర్భంలో ఓ ఉమ్మడి కుటుంబం, మధ్యతరగతి ఆత్మాభిమానం గురించి యూత్ తో పాటు మాస్ ఇమేజ్ వున్న విజయ్ లాంటి హీరోతో ఇలాంటి కథ చెప్పడం మంచి ప్రయత్నం. విజయ్ క్యారెక్టర్ ని పరిచయం చేస్తూ మిడిల్ క్లాస్ కుటుంబంలోని సంగతులని సరదగా చూపిస్తూ కథని ముందుకు నడిపాడు దర్శకుడు. ఈ క్రమంలో వచ్చే సన్నివేశాలు అలరించడంతో పాటు ప్రేక్షకుల మనసులో విజయ్ పాత్ర సహజంగా లీనం అవుతుంది. ఇందు పాత్ర ఎంట్రీ తర్వత సన్నివేశాలు ఇంకాస్త గమ్మత్తుగా వుంటాయి. ఐతే విజయ్ అన్న పాత్రలో ఎదో బలమైన సంఘర్షణ వుందని భావించిన ప్రేక్షకుడికి ఆ ట్రాక్ కాస్త నిరాశ పరుస్తుంది. ఇంటర్వెల్ బ్యాంగ్ మాత్రం బావుంది. ఇందు గురించి నిజం తెలుసుకున్నాక.. విజయ్ ఇచ్చే రియాక్షన్ యూత్ కి బాగా కనెక్ట్ అవుతుంది. సెకండ్ హాఫ్ లో వచ్చే అమెరికా ఎపిసోడ్ లో వేగం తగ్గింది. పైగా అందులో సన్నివేశాలు చాలా నింపాదిగా సాగుతుంటాయి. క్లైమాక్స్ లో కథ మళ్ళీ వేగం పుంజుకుంటుంది. యూత్ తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్ కు నచ్చేలా కంటెంట్ ని తీర్చిదిద్దిన తీరు ఆకట్టుకుంటుంది.



నటీనటులు:

ఫ్యామిలీ స్టార్ ని సింగిల్ హ్యాండ్ తో మోసాడు విజయ్. ఆయన స్క్రీన్ ప్రజెన్స్ సినిమాకి ప్రధాన ఆకర్షణ. మిడిల్ క్లాస్ కుర్రాడి పాత్రలో ఒదిగిపోయాడు. ఈ సినిమాతో తనకు ఫ్యామిలీ ఆడియన్స్ లో ఇంకా ఫ్యాన్స్ పెరుగుతారు. మృణాల్ అందంగా కనిపించింది. ఇందు పాత్రని హుందాగా చేసింది. అయితే సెకండ్ హాఫ్ లో ఆమె పాత్రని పూర్తిగా మ్యూట్ చేయడం అంతగా ఆకట్టుకోదు. జగపతి బాబు రొటీన్ పాత్రలోనే కనిపించారు. వెన్నెల కిశోర్ పాత్ర అంతగా నవ్వులు పంచలేదనే చెప్పాలి. వాసుకి, రోహిణి అట్టంగడి, ప్రభాస్ శ్రీను తో పాటు మిగతా పాత్రలు పరిధిమేరకు వున్నాయి.

# రామాయణం కోసం ఇద్దరూ ఆస్కార్ దిగ్గజాలు.?

ఎన్ని సార్లు చూసిన మళ్లీ మళ్లీ చూడాలనిపించే అద్భుతమైన దృశ్య కావ్యం రామాయణం. ఈ ఇతిహాస కథతో ఇప్పటికే పదుల సంఖ్యలో సినిమాలు, సీరియల్స్ వచ్చిన విషయం తెలిసిందే.


గతేడాది ప్రభాస్ కూడా ఆదిపురుష్ అంటూ మోషన్ క్యాప్చర్‌తో సినిమా తీసి ప్రేక్షకులను అలరించాడు. అయితే రామాయణం కాన్సెప్ట్‌తో మరో మూవీ రాబోతుంది. దంగల్ దర్శకుడు నితీష్ తీవారి మరోసారి ఈ ఇతిహాస కథను తెరపైకి తీసుకురావడానికి రెడీ అయ్యాడు. యానిమల్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత బాలీవుడ్ హీరో రణబీర్ కపూర్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో భాగం కానుండగా.. త్వరలో ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కనుంది. ఇక ఈ చిత్రంలో రణబీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా, శాండల్‌వుడ్ స్టార్ యష్ రావణుడిగా నటించనున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ సంబంధించి ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటున్నట్లు సమాచారం.



ఇదిలావుంటే తాజాగా ఈ ప్రాజెక్ట్ సంబంధించి ఒక సాలిడ్ అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

ఈ మూవీకి సంగీతం అందించడం కోసం ఇద్దరు ఆస్కార్ విన్నర్లు రాబోతున్నారట. ఇందులో ఒకరు ఇండియన్ ఆస్కార్ విన్నర్ ఏ ఆర్ రెహమాన్ కాగా.. ఇంకొకరు హాలీవుడ్ ఆస్కార్ విన్నర్ హన్స్ జిమ్మెర్ వీరిద్దరూ కలిసి రామయణం సినిమాకు సంగీతం అందించనున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఈ విషయంపై నితీష్ తీవారి ఏ ఆర్ రెహమాన్, హన్స్ జిమ్మెర్‌తో చర్చలు జరిపినట్లు సమాచారం. ఇక ది లయన్ కింగ్, డార్క్ నైట్ ట్రయాలజీ, ఇన్‌సెప్షన్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించాడు హన్స్ జిమ్మెర్. లేటెస్ట్ అప్‌డేట్ ప్రకారం ఏప్రిల్ 17న శ్రీరామ నవమి రోజున ఈ సినిమాను అధికారికంగా ప్రకటించనున్నట్లు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు టాక్. వచ్చే నెలలో ముంబైలో షూటింగ్ ప్రారంభమవుతుందని.. అలాగే ఈ ప్రాజెక్ట్ యొక్క మొదటి భాగాన్ని 2025 దీపావళికి విడుదల చేయడానికి ప్లాన్ చేయనున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ ప్రాజెక్ట్‌లో సన్నీ డియోల్, రకుల్ ప్రీత్ సింగ్, లారా దత్తా తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.

# 'స్వయంభూ'లో జాయిన్ అయిన నభా నటేష్




నిఖిల్, భరత్ కృష్ణమాచారి, పిక్సెల్ స్టూడియో పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'స్వయంభూ'లో జాయిన్ అయిన నభా నటేష్

'కార్తికేయ 2'తో దేశవ్యాప్తంగా పాపులారిటీ సంపాదించుకున్న నిఖిల్ నటిస్తున్న 'స్వయంభూ' ప్రస్తుతం దేశంలోని క్రేజీ ప్రాజెక్టలలో ఒకటి. లెజెండరీ యోధుడిగా నటిస్తున్న నిఖిల్ పాత్ర కోసం ఆయుధాలు, మార్షల్ ఆర్ట్స్ , గుర్రపు స్వారీలో ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్న 'స్వయంభూ' నిఖిల్ 20వ చిత్రం. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్‌పై భువన్ , శ్రీకర్ ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారు. స్వయంభూ టాప్-క్లాస్ టెక్నికల్, ప్రొడక్షన్ స్టాండర్డ్స్‌తో రూపొందుతోంది. ఈ చిత్రంలో సంయుక్త ఒక కథానాయికగా నటిస్తోంది. ఆమె తన పాత్ర కోసం శిక్షణ కూడా తీసుకుంది. మేకర్స్ ఈరోజు ఒక పెద్ద అప్‌డేట్‌తో వచ్చారు. చేతికి గాయమైన నభా నటేష్ మళ్లీ వర్క్ లో చేరారు. ఈ మాస్టర్‌పీస్‌లో ఒక మహిళా ప్రధాన పాత్రను పోషించడానికి ఆమె బోర్డులోకి వచ్చారు. మేకర్స్ ఆమె లుక్ ని రివిల్ చేశారు. నభా గాయం నుంచి కోలుకుని టీంలో చేరినట్లు వీడియోలో ప్రజెంట్ చేశారు. ఈ పాత్ర కోసం ఆమె ట్రాన్స్ ఫర్మేషన్ అద్భుతంగా వుంది. మేకర్స్ విడుదల చేసిన పోస్టర్‌లో, చీరలో నగలతో ఆమె యువరాణిలా కనిపిస్తోంది. నిఖిల్ కూడా వీడియోలో ఆమె లుక్ చూసి ఆశ్చర్యపోతున్నారు. ఈ చిత్రంలో నభా నటేష్ కీలకమైన, శక్తివంతమైన పాత్రను పోషిస్తోంది. అది పోస్టర్‌లో ఆమె గెటప్, లుక్‌లలో స్పష్టంగా కనిపిస్తుంది. ఆమె పాత్రకు పర్ఫెక్ట్ ఛాయిస్. ఈ చిత్రానికి కేజీఎఫ్, సలార్ ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందించగా, ఓ ప్రభాహరన్ ప్రొడక్షన్ డిజైనర్. ఈ చిత్రానికి వాసుదేవ్ మునెప్పగారి డైలాగ్స్ అందిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ చిత్ర యూనిట్ లో నభా నటేష్ కూడా చేరారు.

తారాగణం: నిఖిల్, సంయుక్త, నభా నటేష్

# 'ఫ్యామిలీ స్టార్'లో పుష్ప రిఫరెన్స్.. తగ్గేదేలే!



పరశురాం పెట్ల దర్శకత్వంలో విజయ్ దేవరకొండ హీరోగా ది ఫ్యామిలీ స్టార్ అనే సినిమా తెరకెక్కింది. గతంలో వీరిద్దరి కాంబినేషన్ లో వచ్చిన గీత గోవిందం సినిమా సూపర్ హిట్ కావడంతో ఈ సినిమా మీద కూడా భారీ అంచనాలు ఏర్పడ్డాయి. దానికి తోడు మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటించిన ఈ సినిమా ఎట్టకేలకు ఈ రోజు ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. అయితే మొదటి ఆట నుంచి సినిమాకి కాస్త మిక్స్డ్ రివ్యూస్ వస్తున్నాయి. సినిమా అద్భుతంగా ఉందని కొంతమంది కామెంట్ చేస్తుంటే రొటీన్ సినిమా అని, అసలు ఇప్పుడు చేయాల్సిన కథ కాదని మరి కొంతమంది అంటున్నారు. ఆ సంగతి పక్కన పెడితే ఈ సినిమాలో అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప సినిమా రిఫరెన్స్ వాడడం హాట్ టాపిక్ అవుతుంది.

ఈ సినిమాలో విజయ్ దేవరకొండ బామ్మగా మరాఠీ నటి రోహిణి నటించారు. ఆమె గతంలో సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలో మహేష్ బాబు, వెంకటేష్ ఇద్దరికీ బామ్మ పాత్రలో నటించారు. ఆ తర్వాత చాలా కాలానికి ఆమె మళ్ళీ తెలుగు తెరమీద కనిపించారు. అయితే ఆమె చేత పుష్ప మేనరిజం చేయించారు దర్శకుడు. ఒకానొక సందర్భంలో ఫ్యామిలీ మొత్తాన్ని తీసుకుని బామ్మ ఒక షాపింగ్ మాల్ కి వెళుతుంది. ఆ సమయంలో ఆమె ఈ పుష్పం మేనరిజం చేసి చూపించడం హాట్ టాపిక్ అవుతుంది. ఇక ఈ సీన్ చూసి పుష్ప రాజు క్రేజ్ ఏ రేంజ్ లో ఉందో అర్థం చేసుకోవాలి అంటూ అల్లు అర్జున్ అభిమానులు అయితే కామెంట్ చేస్తున్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**